వార్తా పత్రికలు,
అధిక సంఖ్యలో పుస్తకముల ముద్రణ కోసం సంప్రదించండి.
9393949345.
విశాఖ సమాచారమ్ ప్రెస్
మల్టీకలర్ వెబ్ ఆఫ్‌సెట్ ప్రింటర్స్

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

మీ లక్ష్మీ దీపపు ఒత్తులు
కార్తీక దామోదర స్వామి కొరకు
ఆర్డర్ చేయండి
నేరుగా మీ ఇంటికే అందించ
బడతాయి
పువ్వు ఒత్తులు..కాడ
ఒత్తులు..365
ఒత్తులు..కమలం ఒత్తులు
9248547596 కశింకోట
Speed Post and APSRTC
DOOR DELIVERY....48 to
72 hours లో

RNI No.52722/90 సంపుటి : 33 సంచిక : 54 విశాఖపట్నం, 02 డిశెంబరు 2022 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## ఏపీలో పారిశ్రామిక పెట్టుబడులకు సహకరించండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గట్టి పట్టుదలతో ఉన్నారు. గడచిన మూడు సంవత్సరాలలో పలు కొత్త కంపెనీలు రాష్ట్రంలో ఉత్పత్తిని ప్రారంభించిన సంగతి తెలిసిందే. మరికొన్ని కంపెనీలు ఉత్పత్తికి సిద్ధంగా ఉండగా, రానున్న రోజుల్లో మరిన్ని పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఆయన ఆదేశాలతో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు మంత్రి అమర్నాథ్ గురువారం ఢిల్లీ వెళ్లారు. అక్కడ ఆయన ఇన్వెస్ట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈవో దీపక్ బగ్లాతో భేటీ అయ్యారు.

భారతదేశంలో పారిశ్రామిక రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరిచే యాజమాన్యాలకు ఇన్వెస్ట్ ఇండియా సంస్థ మార్గదర్శకంగా నిలుస్తుంది. ఏఏ పరిశ్రమలు ఏఏ రాష్ట్రాల్లో నెలకొల్పడానికి అనువైన పరిస్థితులు ఉంటాయన్న సమాచారాన్ని ఈ ఇన్వెస్ట్ ఇండియా సంస్థ తెలియజేస్తుంది. ఈ నేపథ్యంలో మంత్రి అమర్నాథ్ దీపక్ బగ్లాతో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్లో గ్రీన్ ఎనర్జీ, ఫుడ్ ప్రాసెసింగ్ తదితర రంగాలకు చెందిన పరిశ్రమలు నెలకొల్పటానికి అనువైన పరిస్థితులు ఉన్నాయని అమర్నాథ్ ఆయనకు తెలియజేశారు. భారతదేశంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చే యాజమాన్యాలను తొలుత ఆంధ్రప్రదేశ్ కు పంపించాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ లో సరళమైన పారిశ్రామిక విధానం అమల్లో ఉందని, మౌలిక సదుపాయాలతో కూడిన భూమి అందుబాటులో ఉందని, దీంతోపాటు నైపుణ్యం కలిగిన సిబ్బంది కూడా ఏపీలో పుష్కలంగా ఉన్నారని మంత్రి అమర్నాథ్, దీపక్ బగ్లాకు చెప్పారు. మంత్రి అభ్యర్థనపై దీపక్ సానుకూలంగా

(మిగతా 2లో)

## 104 వాహనాలు సమకూర్చుకుని ఖాళీల్లో సిబ్బందిని భర్తీ చేయాలి: సీఎం

తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైద్య, ఆరోగ్య శాఖపై గురువారం సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగానే ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్, ఆరోగ్యశ్రీ, నాడు-నేడు కార్యక్రమాలు తదితర అంశాలపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష జరిపారు. అయితే, అక్టోబరు 21న ప్రారంభించిన ఫ్యామిలీ డ్యాక్టర్ కాన్సెప్ట్ పైలెట్ ప్రాజెక్టు అమలుపై సీఎం జగన్ సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశాల మేరకు ప్రాజెక్టు అమలుకోసం తీసుకుంటున్న చర్యలను, పైలెట్ ప్రాజెక్టు అమలులో గుర్తించిన అంశాలను అధికారులు వివరించారు.

ఈ క్రమంలో అధికారులు.. 26 జిల్లాల్లో నెలరోజుల వ్యవధిలో 7,166 విలేజ్ క్లినిక్స్‌లలో రెండుసార్లు చొప్పున, 2,866 విలేజ్ క్లినిక్స్‌లలో ఒకసారి చొప్పున ఫ్యామిలీ డాక్టర్ 104 వాహనంతో పాటు వెళ్లారని తెలిపారు. డిసెంబర్‌లో అదనంగా మరో 260.. 104 వాహనాలు సమకూర్చుకుంటున్నట్టు అధికారులు వెల్లడించారు. దీంతో పూర్తిస్థాయిలో 104 వాహనాలు అందుబాటులోకి రానున్నట్టు స్పష్టం చేశారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ వల్ల వైద్య సిబ్బందిలో వివిధ విభాగాల మధ్య సమన్వయం, సమర్థత గణనీయంగా పెరిగాయన్నారు.

సీఎం వైఎస్ జగన్ ఆదేశాల మేరకు పాఠశాల విద్యార్థులు, అంగన్వాడీ పిల్లలు, గర్భవతుల ఆరోగ్యంపైన కూడా పరిశీలన చేస్తున్నామన్న అధికారులు తెలిపారు. ఎనీమియాతో బాధపడుతున్న వారిని కూడా గుర్తించి చికిత్స అందిస్తున్నామని చెప్పారు. పైలెట్ ప్రాజెక్టులో



భాగంగా నెలరోజుల వ్యవధిలో 7,86,226 మందికి సేవలందించామని వెల్లడించారు. హైపర్ టెన్షన్‌తో బాధపడుతున్న 1,78,387 మందిని, 1,25,948 మంది మధుమేహంతో బాధపడుతున్నారని గుర్తించినట్టు తెలిపారు. వీరికి వైద్యసాయం అందించినట్టు స్పష్టం చేశారు.

**సీఎం వైఎస్ జగన్ ఆదేశాలు ఇవే..**

ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌లో క్రమం తప్పకుండా మందులు ఇవ్వడమే కాదు.. వారు ఎలాంటి ఆహారం తీసుకోవాలన్నదానిపై సూచనలు కూడా ఇవ్వాలి.

ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ను పూర్తిస్థాయిలో అమలు చేయడానికి తగిన స్థాయిలో సన్నద్ధం కావాలి.

అవసరాలకు తగిన విధంగా 104 వాహనాలను సమకూర్చుకోవాలి.

ఎక్కడా ఖాళీలు లేకుండా సిబ్బందిని భర్తీ చేయాలి. ఆలోగా విలేజ్ క్లినిక్స్ నిర్మాణాలను పూర్తి చేయడానికి తగిన చర్యలు తీసుకోవాలి.

ఉగాది కల్లా వీటిని పూర్తిచేసేలా తగిన చర్యలు తీసుకోవాలి.

ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ అమలులో స్త్రీ శిశు సంక్షేమ శాఖను భాగస్వామ్యం చేయాలి.

పిల్లలు, గర్భవతులు, బాలింతల్లో ఎనీమియాతో బాధపడుతున్న వారిని గుర్తించి ఆ డేటాను స్త్రీ శిశు సంక్షేమశాఖకు బదిలీచేయాలి. డేటా ప్రకారం ఆయా లక్షణాలున్నవారికి పౌష్టికాహారం, మందులు అందించేలా తగిన చర్యలు తీసుకోవాలి.

గ్రామ సందర్శనలో భాగంగా ఫ్యామిలీ డాక్టర్ ఆ గ్రామంలో మంచానికి పరిమితమైన రోగులను తప్పనిసరిగా కలవాలి.

వైద్య, ఆరోగ్య రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింత విస్తృతంగా వినియోగించాలి.

ఆరోగ్యశాఖలోని ఆశా వర్కర్ స్థాయి వరకూ కూడా ట్యాబులు లేదా సెల్‌ఫోన్లు ఇవ్వాలి.

ఇందులో వైద్య, ఆరోగ్య రంగానికి సంబంధించి అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్, ఆరోగ్యశ్రీ సహా వివిధ కార్యక్రమాలకు సంబంధించిన యాప్‌లు ఉంచాలని ఆదేశించారు.

ఆరోగ్యశ్రీపై మరింత అవగాహన కలిగించాలి. ఏ వ్యాధికి ఏ ఆసుపత్రిలో చికిత్స లభిస్తుందన్నది బాధితులకు తెలియాజేయాలి.

ఎవరికైనా ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందించాలంటే.. సంబంధిత చికిత్సను అందించే నెట్‌వర్క్ ఆసుపత్రి వివరాలు వెంటనే తెలిసేలా యాప్‌ను రూపొందించాలి. సంబంధిత ఆసుపత్రి లోకేషన్‌తో పాటు డైరెక్షన్ కూడా చూపేలా ఈ యాప్ ఉండాలి.

ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు దగ్గర నుంచి కూడా ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రి గురించి గైడ్ చేసే పరిస్థితి రావాలి.

ప్రజలకు కూడా ఈ యాప్ అందుబాటులో ఉండేలా చూడాలి. ఆరోగ్య శ్రీ

(మిగతా 2లో)

## నగరంలోని ప్రధాన గెడ్డలను శుభ్రం చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలోని ప్రధాన గెడ్డలను శుభ్రం చేయాలని జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జోన్-5, 51వ వార్డు పరిధిలోని చిట్టిబాబు కోలనీ, గాంధీనగర్, మాధవధార లే-అవుట్, భీమనగర్ తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ రొయ్య వెంకటరమణతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చిట్టిబాబు కాలనీలోని ఉన్న ప్రధాన గెడ్డను శుభ్రం చేయాలని, అలాగే వార్డులో పారిశుధ్య నిర్వహణ సరిగా లేదని పారిశుద్ధ నిర్వహణలో అలసత్వం ప్రదర్శించకుండా వార్డు లోని కాలువలు, రోడ్లను శుభ్రం చేయాలని ఆదేశించారు. మాధవధార ఉడా లే-అవుట్ లోని భూగర్భ డ్రైనేజీ కొరకు తీసిన గుంతలను వెంటనే పూడ్చాలని, వార్డులో ప్రజలకు త్రాగునీటికి ఇబ్బంది లేకుండా సమృద్ధిగా నీరు అందించాలని, విద్యుత్ దీపాలు సక్రమంగా వెలిగేటట్లు చూడాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.

గాంధీనగర్ గెడ్డ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో రీటైనింగ్ వాల్ ను నిర్మించి ఆ ప్రాంతాన్ని పార్కుగా అభివృద్ధి చేయాలని, భీమ నగర్ లో శిధిలావస్థలో ఉన్న కమ్యూనిటీ హాలును తొలగించి మరల ఆ ప్రాంతంలో నూతనంగా కమ్యూనిటీ హాలును నిర్మించాలని, వార్డులో చాలావరకు రోడ్లు, డ్రైన్లు శిధిలావస్థలో ఉన్నందున వాటికి మరమ్మత్తులు చేపట్టాలని, రజక వీధిలో వారి కొరకు దోభీ ఖానా నిర్మించాలని, గాంధీనగర్ లో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని, ఏకలవ్య కోలనీలో ఎప్పటి నుంచో నివాసం ఉంటున్న వారికి ఇంటి పన్ను లేనందున మంచినీటి సదుపాయం లేదని ఆ ప్రాంత వాసులకు ఇంటి పన్ను వేసి నీటి కొళాయిలు వేయాలని స్థానిక కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా కమిషనర్ స్పందిస్తూ తెలిపిన ప్రతి అంశము పరిశీలిస్తామని కమిషనర్ తెలియజేశారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కృష్ణ, ఏఎంఓహెచ్ డాక్టర్లు ఎన్. కిషోర్, రాజేష్, ఏసీపీ అరుణ వల్లి, కార్యనిర్వాహణ ఇంజనీర్లు ఏ శ్రీనివాసరావు, పి వెంకటరావు, ఏపిడి పద్మావతి, శానిటరీ సూపర్వైజర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శికి కీలక బాధ్యతలను అప్పగించిన వైఎస్ జగన్..!!





**అమరావతి:** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పని చేసిన డాక్టర్ సమీర్ శర్మ పదవీ విరమణతో ముఖ్యమంత్రి కార్యాలయంలో కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. ఆరుమంది సీనియర్ ఐఎఎస్ అధికారులకు స్థానచలనం కలిగింది. మొన్నటివరకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేసిన డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి- చీఫ్ సెక్రెటరీగా నియమితులు అయ్యారు. ఆయన స్థానంలో ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఎఎస్ అధికారిణి డాక్టర్ పూనం మాలకొండయ్య అపాయింట్ అయ్యారు.

ఈ ముగ్గురు కొద్ది సేపటి కిందటే తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వైఎస్ జగన్‌ను కలిశారు. మర్యాదపూరకంగా ఆయనతో భేటీ అయ్యారు. కేఎస్ జవహర్ రెడ్డితో సుమారు అరగంటకుపైగా మాట్లాడారు. ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. వచ్చేది ఎన్నికల సంవత్సరం కావడం వల్ల పరిపాలన పరంగా ప్రభుత్వంపై ఎలాంటి రిమార్కులు రాకుండా బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉంటుందని కోరారు.

1990 బ్యాచ్ ఏపీ క్యాడర్ ఐఎఎస్ అధికారి జవహర్ రెడ్డి. 2024 జూన్ 30వ తేదీ వరకు సర్వీసులో ఉంటారు. గతంలో ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలు కీలక శాఖలకు ముఖ్య కార్యదర్శి, ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాల కలెక్టర్, పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్య శాఖల ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వాహక అధికారిగా పని చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు.

డాక్టర్ సమీర్ శర్మ పదవీ విరమణ తరువాత పూనం మాలకొండయ్య, వై మధుసూధన్ రెడ్డి, ప్రవీణ్ ప్రకాష్, బీ రాజశేఖర్, మహ్మద్ దివాన్ మైదీన్‌లకు స్థానచలనం కలిగింది. కాగా- డాక్టర్ సమీర్ శర్మతోనూ వైఎస్ జగన్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఆయన చేసిన సేవల పట్ల ప్రశంసించారు. ఈ భేటీ ముగిసిన తరువాత ముఖ్యమంత్రి కార్యాలయం ఆయనకు తీపి కబురు వినిపించింది.

సమీర్ శర్మను రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి

(మిగతా 2లో)

## ఏపీ పోలీస్ శాఖలో బిగ్ ఫైట్



**అమరావతి:** ఏపీ పోలీస్ శాఖలో బిగ్ ఫైట్ నడుస్తోంది. ఒకు పోలీస్ బాస్.. ఇంకొకరు ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు తన పరిధి దాటి వ్యవహరిస్తుండడంతో డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి మండిపడుతున్నారు. ప్రభుత్వ అధినేతకు రెండు కళ్లలా ఉండే ఈ ఇద్దరు ఐపీఎస్‌లు పోలీసుశాఖపై పూర్తిస్థాయి పట్టుకోసం చేస్తున్న ప్రయత్నాలు చర్చనీయాంశం అయ్యాయి. దేశంలోని ఏ రాష్ట్రంలో అయినా పోలీసు దళాల అధిపతితో పాటు నిఘా విభాగం అధిపతి అక్కడి ప్రభుత్వాలకు కీలకం. రాష్ట్రంలో ఏ మూల ఏం జరుగుతోంది.. ఎక్కడెక్కడ ఎవరెవరు ఏం చేస్తున్నారో.. సమాచారం సేకరించి నిఘావిభాగం అప్రమత్తం చేస్తే అందుకు అనుగుణంగా చట్టపరమైన చర్యలకు పోలీసులు ఉపక్రమించి శాంతి భద్రతలు పరిరక్షిస్తారు. అంతేగాక ప్రభుత్వానికి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడతారు. ఈ రెండు కీలక పోస్టుల్లో ఉండే ఐపీఎస్ అధికారుల మధ్య సఖ్యత లేకపోతే ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పవు. అందుకే డీజీపీ ర్యాంకు అధికారి ఉంటే ఇంటెలిజెన్స్ చీఫ్‌గా అడిషనల్ డీజీ కేడర్ ఐపీఎస్ ఉంటారు. అయితే రాష్ట్రంలో ప్రస్తుతం ఆ రెండు పోస్టుల్లోనూ డీజీ ర్యాంకు అధికారులే ఉండటంతో ఆధిపత్య పోరు మొదలైంది. అది కూడా ఒకే బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్‌లు కావడంతో మరింత ముదురుతోంది. ముఖ్యమంత్రి సొంత జిల్లాకు చెందిన అడిషనల్ డీజీ కసిరెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డిని మూడేళ్ల క్రితం నిఘా విభాగం అధిపతిగా నియమించిన జగన్ ప్రభుత్వం ఈ ఏడాది జనవరిలో డీజీపీగా పదోన్నతి కల్పించి ఏసీబీ డీజీగా నియమించింది. తమకు అన్ని విధాలా అనుకూలంగా ఉంటారని ఫిబ్రవరి మూడో వారంలో పోలీస్ బాస్‌గా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగించింది. అప్పటి దాకా ఏసీబీ డీజీగా ఉన్న

(మిగతా 2లో)

### ఒరిస్సా ఖుర్దా జాతీయ రహదారిపై

## ఘోర రోడ్డు ప్రమాదం




ఒరిస్సా రాష్ట్రం ఖుర్దా రోడ్డు జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది .ఆగి

(మిగతా 2లో)

## ఎయిడ్స్ పై ప్రజలలో అవగాహన పెంచాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అసమానతలను అంతం చేయడానికి అందరూ ఏకమవ్వాలని, ఎయిడ్స్ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా గురువారం ఉదయం ఆయన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఎయిడ్స్ వ్యాదిగ్రస్తులతో కలసి అల్పాహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎయిడ్స్ సోకిన వారిని అందరితో సమానంగా చూడాలని, కొత్తగా ఏ ఒక్కరూ కూడా హెచ్ ఐవి భారిన పడకుండా అవగాహన కలిగించాలన్నారు. ఇప్పటికే ఎయిడ్స్ సోకిన వారిని ఎటువంటి వివక్షత చూపకుండా సామూహికంగా కలుపుకొని పోవాలని ఇందుకోసం అన్ని ప్రభుత్వ శాఖలతో పాటు స్వచ్ఛంద సేవా సంస్థలు కృషి చేయాలన్నారు. అదే విదంగా రక్తపరీక్షలు చేసేటప్పుడు, రక్తమార్పిడి చేసే సమయంలో వైద్యులు తగు జాగ్రత్తలు తీసుకొని ఎయిడ్స్ వ్యాప్తి కాకుండా చూడాలన్నారు.

ఈ సందర్భంగా ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల సంక్షేమానికి తన వంతు విరాళంగా ఒక నెల జీతాన్ని రూ 1,10,000/- చెక్కు రూపేణా డి.ఎల్.ఓ డా.పూర్ణేంద్రబాబు కు అందజేసారు.

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల సంక్షేమానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన DLO

(మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

## ఏపీలో పారిశ్రామిక పెట్టుబడులకు సహకరించండి

స్పందించారు.

ఇదిలా ఉండగా వచ్చే ఏడాది మార్చి నెలలో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమిట్-2023 నిర్వహణపై కూడా మంత్రి అమర్నాథ్, దీపక్ బగ్లాతో చర్చించారు. ఈ సదస్సుకు ఏఏ దేశాల నుంచి పారిశ్రామికవేత్తలను ఆహ్వానించాలన్నటువంటి అంశాలపై చర్చించారు.

మంత్రి అమర్నాథ్ వెంట ప్రభుత్వ విప్ ధర్మ శ్రీ, పరిశ్రమ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ సృజన తదితరులు ఉన్నారు.

## 104 వాహనాలు సమకూర్చుకుని ఖాళీల్లో సిబ్బందిని భర్తీ చేయాలి: సీఎం

సాఫ్ట్‌వేర్ కూడా బాగా మెరుగుపరచాలి.

ఎవరైనా తమకు వైద్యం కోసం ఎక్కడకు వెళ్లాలి? ఏ జబ్బుకు ఎక్కడ వైద్యం అందుతుంది? దీనికి ఆరోగ్య శ్రీ సేవలు ఎక్కడ అందుతాయి అన్నదానిపై లోకేషన్ సైతం తెలియజేసేలా యాప్‌లో వివరాలు ఉండాలి.

అలాగే ఫ్యామిలీ డాక్టర్ సంబంధిత గ్రామానికి వెళ్లినప్పుడు కూడా రియల్‌టైం డేటా కూడా రికార్డు చేయాలి. దీనివల్ల సిబ్బంది మధ్య సమన్వయం, వివిధ విభాగాలు తీసుకునే చర్యల మధ్య కూడా సమన్వయం చక్కగా కుదురుతుంది.

ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పర్యవేక్షణకు సమర్థయంత్రాంగం ఉండాలి. రాష్ట్రస్థాయిలో, అసెంబ్లీ స్థాయిలో, మండల స్థాయిలో అధికారులను ఉంచాలి. రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటుచేయాలి. ఆరోగ్యరంగంలో ఎలాంటి ఫిర్యాదునైనా 104 ద్వారా స్వీకరించాలని, విలేజ్ క్లినిక్స్ సహా అన్నిచోట్లా ఈ నంబర్‌ను ఉంచాలని సీఎం జగన్ ఆదేశించారు.

ఆరోగ్యశ్రీ సేవల విషయంలో ఏమైనా తప్పులు ఉంటే కచ్చితంగా చర్యలు తీసుకోవాలి. సరిగ్గా సేవలు అందించకపోవడం, సేవల్లో నాణ్యత లేకపోవడం వంటి అంశాలపై కచ్చితంగా దృష్టిపెట్టాలి. నెగిటివ్ ఫీడ్‌బ్యాక్‌పై కచ్చితంగా పరిశీలన, చర్యలు ఉండాలి. డయాలసిస్ పేషెంట్లకు సేవలందించేందుకు 108 వాహనాలు వినియోగించుకోవాలని సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె ఎస్ జవహర్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎం టీ కృష్ణబాబు, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి జీ ఎస్ నవీన్ కుమార్, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ జి నివాస్, ఆరోగ్యశ్రీ సీఈఓ ఎం ఎన్ హరేంద్రప్రసాద్, ఏపీఎంఎస్ఐడీసీ వీసీ అండ్ ఎండీ డి మురళీధర్ రెడ్డి, ఏపీవీవీపీ కమిషనర్ వి వినోద్ కుమార్, వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ (డ్రగ్స్) రవి శంకర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శికి కీలక బాధ్యతలను అప్పగించిన వైఎస్ జగన్..!!

ఛైర్మన్‌గా అపాయింట్ చేసింది. దీనితో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం చీఫ్ ఎగ్జిక్యూటివ్‌గా నియమించింది. సమీర్ శర్మ కోసం ఈ హోదాను సృష్టించింది ప్రభుత్వం. తొలుత- సమీర్ శర్మను రాష్ట్ర ప్రభుత్వ ఎక్స్ అఫిషియో ప్రధాన కార్యదర్శిగా నియమించే అవకాశం ఉందంటూ వార్తలొచ్చాయి. దీనికి బదులుగా ప్రభుత్వం రెండు పోస్టులను ఆయనకు అప్పగించింది. ఏపీ పీసీబీ ఛైర్మన్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ టు సీఎంగా అపాయింట్ చేసింది.

## ఏపీ పోలీస్ శాఖలో బిగ్ ఫైట్

పీఎస్ఆర్ ఆంజనే యులును ఇంటెలిజెన్స్ విభాగానికి బదిలీ చేసిన వైసీపీ ప్రభుత్వం ఇద్దరు అధికారులతో కీలకంగా పని చేయించుకుంటోంది. సౌమ్యంగా కనిపించే డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి ప్రభుత్వ పెద్ద వద్ద తలూపినా పోలీసింగ్‌లో మరీ ఏకపక్షంగా కాకుండా పద్ధతిగానే పనిచేస్తున్నారు. కోనసీమలో కొట్లాటలు జరిగినా.. ప్రభుత్వ ఉద్యోగులు నిరసనకు పిలుపిచ్చినా.. అమరావతి రైతులు పాదయాత్ర చేపట్టినా.. గతంతో పోలిస్తే మెరుగ్గానే వ్యవహరించారు. ఇది ప్రభుత్వ పెద్దలకు రుచించలేదో ఏమో కానీ పోలీస్ బాస్‌గా పూర్తిస్థాయి అదనపు బాధ్యతలు అప్పగించి పది నెలలు కావస్తున్నా ఎఫ్ఏసీగానే కొనసాగిస్తున్నారు.

## ఒరిస్సా ఖుర్దా జాతీయ రహదారిపై

ఉన్న లారీని వెనకనుంచి కారు ఢీకొన్న సంఘటనలో నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. గురువారం తెల్లవారుజామున ఐదు గంటల ప్రాంతంలో చోటు చేసుకున్న ఈ విషాద సంఘటనలో విశాఖకు చెందిన నలుగురు వ్యక్తులు సంఘటన స్థలంలోనే మృతి చెందారు. అందులో నగరంలోని బీచ్ రోడ్డు ప్రాంతానికి చెందిన బ్యూటీషియన్ మారియా ఖాన్(24), విశాలాక్షి నగర్ ప్రాంతానికి చెందిన రాఖి(45), ఫోటోగ్రాఫర్ కబీర్ తో పాటు మరో వ్యక్తి చనిపోయినట్లు ప్రాథమిక సమాచారం .ఈ నలుగురు భువనేశ్వర్ లోని ఓ వివాహానికి వెళుతుండగా ఈ దుర్ఘటన చోటు చేసుకున్నట్లుగా తెలుస్తోంది. సంఘటన గురించి తెలిసిన వెంటనే మృతుల బంధువులు స్నేహితులు హుటాహుటిన ఖుర్దాకు బయలుదేరి వెళ్లారు.

## ఎయిడ్స్ పై ప్రజలలో అవగాహన పెంచాలి

కన్వీనర్‌గా ఎయిడ్స్ వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలియజేసారు. అనంతరం చిన్నారులతో కలిసి అల్పాహారం చేసారు.

ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వైద్య సంచాలకులు డా.ఎం .ఉమాసుందరి, డి.ఎల్.ఓ డా.పూర్ణేంద్రబాబు, జిల్లా ప్రోగామ్ అధికారులు, డా.ఎన్.జీవనరాణి, డా.ఎం .రమారెడ్డి, వైద్యులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, స్వచ్ఛంద సేవా ప్రతినిధులు పాల్గొన్నారు.

# డిసెంబర్ నాటికి 1.50 లక్షల గృహ ప్రవేశాలు



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** డిసెంబర్ నెలలో లక్ష ఏభై గృహాలను గృహ ప్రవేశాలు లక్ష్యం గా ఏ.పి.టిడ్కో ఛైర్మెన్ .జమ్మాన ప్రసన్న కుమార్ అన్నారు.అధికారిక పర్యటనలో భాగముగా పల్నాడు జిల్లాలో చిలకలూరిపేట పురపాలక సంఘము పరిధిలో ఏ.పి.టిడ్కో ద్వారా నిర్మాణం చేపట్టిన గృహ సముదాయాలను మునిసిపల్ కమిషనర్ ఇంజనీర్లతో కలిసి పరిశీలించడం జరిగింది .అనంతరం నిర్మాణం లో ఉన్నటువంటి పలు గృహ సముదాయాలను చివరి దశ పనులను పరిశీలించిన తరువాత ప్రాజెక్ట్ త్వరితగతిన నిర్మాణం పూర్తిస్థాయిలో ఇళ్లను లబ్ధిదారులకు అందజేత అనేటటువంటి విషయాలపై విలువైనటువంటి సూచనలను సంబంధిత అధికారులకు ఇవ్వడం జరిగింది మరియు ఇండ్లతో పాటు మౌళిక సదుపాయలైన వాటర్ సప్లై, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు, గ్రీనరీ ఎలెక్ట్రిఫికేషన్ మురుగు కాలువలు ఏర్పాటు చేస్తూ చక్కటి పర్యావరణములో ఇళ్ళు అందజేసే విధముగా కార్యాచరణను రూపొందించాలని అధికారులకు తెలపడమైనది.పూర్తి స్థాయిలో పూర్తి ఐన ఎస్ టి పి పనులను పరిశీలించి తక్షణం విద్యుత్తు సరఫరా చేయుటకు ఎలక్ట్రికల్ అధికారులు ను కోరడమైనది.అనంతరం చిలకలూరిపేట లో వివిధ కేటగిరి లలో నిర్మాణంలో ఉన్నటువంటి 5520, గృహాలలో 2272 ఇళ్లను ప్రారంభోత్సవంనకు సిద్ధం చేసి లబ్దిదారులకు ఈ డిసెంబర్ - నెలాఖరు నాటికి అందజేసేవిధముగా చూడాలని మిగిలిన ఇళ్లను దశల వారిగా జనవరి, ఫిబ్రవరి మరియు మార్చ్ 2023 లోపు దశల వారీగా లబ్ధిదారులకు అందించుటకుఅందరూ కలిసి సమిష్టిగా కృషిచేసి ప్రభుత్వ ఆశయములో భాగస్వాములు కావాలని అధికారులను కోరడమైనది.అనంతరం టిడ్కో హౌసింగ్ లబ్ధిదారులకు బ్యాంకుల ద్వారా ఋణసదుపాయం కల్పించే విషయంలో మెప్మా డిపార్ట్మెంట్ వారు, డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ఆఫ్ బ్యాంక్ లింకేజ్ టిడ్కో సి.ఎల్.టి.సి అందరూ సమనవ్వయము చేసుకొంటూ లబ్ధిదారులకు ఋణమంజూరులో తమ వంతు కృషి చేయాలని కోరడమైనది.నేటివరకు చిలకలూరిపేట, పొన్నూరులలో జరిగినట్టువంటి కేటగిరి వారీగా ఇళ్ళ రిజిస్ట్రేషన్, పూర్తి కాబడింటువంటి బ్యాంక్ లింకేజ్ ఇంకనూ చేయవలసిన బ్యాంక్ లింకేజ్ మొదలగు వాటి గురుంచి సంభందిత మునిసిపల్ అధికారులతో మాట్లాడటం జరిగింది.పర్యావరణ పరిరక్షణలో భాగముగా బయో ఫెన్సింగ్ విధానములో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టాలని అధికారులకు సూచించడం జరిగింది.ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు తో పూర్తి స్థాయి సరఫరా మరియు ఎస్ టి పి కి విద్యుత్తు సరఫరా చేయుటకు సమీక్షించడమైనది పైన తెలిపిన ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ సి.హెచ్.గోవింద రావు ,టిడ్కో సూపరెంటెండింగ్ ఇంజనీర్ ఎమ్.చిన కోటేశ్వరరావు గారు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. ప్రసాదరావు , డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ఆఫ్ బ్యాంక్ లింకేజ్ , ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు కాంట్రాక్టింగ్ ఏజెన్సీ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటికి టిడిపి ప్రచారం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 12 వ వార్డు లో ఇదేమి కర్మ రా ప్రచారాన్ని 12వ వార్డు ఇంచార్జ్ ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు గణబాబు నగర్ లో ఇంటి ఇంటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకుని కరపత్రాలను రాసుకుని ఇదెం ఖర్మ క్యాలండర్ అందజేశారు .ఈ కర పత్రాలు తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయం కు పంపించిడం జరుగుతోంది తెలిపారు. ఈ కార్యక్రమంలో 12 వ వార్డు అధ్యక్షుడు గాడి సత్యం,. జనరల్ సెక్రటరీ భరత్ , జిల్లా పార్లమెంటరీ సెక్రటరీ లు ఒమ్మి పొలారావు, యెడువాక సన్యాసి రావు, ముగడ రాజారావు, దువ్వి తాతారావు, బీసీ సెల్ అధ్యక్షుడు పరదేశి ఆనంద్, గొపల్లి రామకృష్ణ, రమణ, ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా రూపొందించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఓటరు జాబితాను రూపొందించే క్రమంలో ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా రూపొందించాలని , ఈ విషయంలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని రాజీవ్ కుమార్ ,కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి అధికారులను ఆదేశించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేందుకు విస్తృత ప్రచారం చేయాలని గురువారం సాయంత్రం ఢిల్లీ లోని ఎన్నికల ప్రధాన కార్యాలయం నుండి కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు . ఈ కార్యక్రమానికి కలెక్టరేట్లో ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున,జాయింట్ కలెక్టర్ కె .యస్ . విశ్వనాథన్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లాలో1945 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని , సుమారు 18 లక్షలు ఓటర్లు కలిగి ఉన్నామని కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. ఈసీ రేషియో 738 ఉన్నదని తెలిపారు . అమ్మఒడి , జగనన్న విద్యా దీవెన పథకాల సమాచారం తో కొత్త ఓటర్ల నమోదుకు చైతన్యం కలిగిస్తున్నామని వివరించారు.బీఎల్వోస్ ను కాలేజీలకు ,ఇంటింటికి పంపించి సమాచారం సేకరణ చేస్తున్నామని అన్నారు . పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి , పరిష్కరిస్తామని కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్ కుమార్ కు తెలిపారు. అలాగే జిల్లా వ్యాప్తంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసి ఓటర్లుగా చేర్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి డీఆర్వో శ్రీనివాస మూర్తి , ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, ఇఆర్వోలు, ఏఈఆర్వోలు , ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వేజనా ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** సర్వేజనా ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే సర్వేజనాఐక్యవేదికవ్యవస్థాపక అధ్యక్షులు అనకాపల్లి పట్టణ హెచ్ ఆర్ పి ఎఫ్ హ్యూమన్ రైట్స్ సెక్రటరీ కోరిబిల్లి పరమేష్ పరి ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయంలో రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ ప్రియా దర్శని , ఎమ్మెల్సీ అభ్యర్థి గంటి రవికుమార్ ,శ్రీనివాస్ రావు,., రాజు. నాగమణి ,సిస్టర్ రేవతి హాస్పిటల్ స్టాఫ్ ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.. గంటి రవి కుమార్ మాట్లాడుతూ ఎయిడ్స్ అనేది అంటుకునే వ్యాధి కాదని ఎయిడ్స్ రోగులను చులకన భావంతో చూడకూడదని అన్నారు. ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని యువత ముఖ్యంగా ఇలాంటి వాటిపై అవగాహన కలిగించుకోవాలని చెప్పారు. యువత ఎయిడ్స్ వ్యాధి పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.

# ఎయిడ్స్ నివారణపై ర్యాలీ




**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** గురువారం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ యూనిట్ ఆధ్వర్యంలో పీఆర్ కళాశాల నుంచి బాలాజీ చెరువు సెంటర్ వరకు ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో డీఎంహెచ్‌వో డా. ఎం.శాంతిప్రభ, జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ ఆఫీసర్ డా. ఆర్.రమేష్, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

శుక్రవారం 02-12-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం హేమంత రుతువు
మార్గశిర మాసం

| | |
|---|---|
| తిథి | : బ. దశమి తె. 5.39 |
| నక్షత్రం | : ఉత్తరాభాద్ర తె. 5.45 |
| వర్జ్యం | : మ 03.39 . ల 04.55 |



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.
బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు.
సెల్ : 9440537607


## విశాఖ సాగర తీరంలో నేవీ డే రిహార్సల్స్ వేడుకలు

నేవీ డే వేడుకలకు విశాఖ తీరం ముస్తా బవుతోంది.ఆర్కే బీచ్‌లో యుద్ధనౌకలు, నేవీ హెలికాప్టర్లతో విన్యాసాలు అదుర్స్ అనిపిస్తున్నాయి. డిసెంబర్ 4న జరిగే నేవీ డే వేడుకలకు ఆర్కే బీచ్‌లో కొద్ది రోజులుగా ముమ్మ రంగా రిహార్సల్స్ నిర్వహిస్తున్నారు. సముద్రంలో యుద్ధనౌకలు, హెలికాప్టర్ల విన్యాసాలను చూసేందుకు విశాఖ నగర వాసులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు బీచ్‌కు చేరుకుంటున్నారు. దీంతో ఆర్కే బీచ్ సందడిగా మారింది. యుద్ధ సమయంలో నావికాదళం ఎలా స్పందిస్తుంది. శత్రువులపై ఎలా ఎదురు దాడికి దిగుతుందో.. కళ్లకు కట్టినట్లు చూపించారు. తీరానికి వచ్చిన సందర్శకులు ఈ విన్యాసాలను ఆసక్తిగా తిలకించారు.

## డైట్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో నివారణ అవగాహన ర్యాలీ




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక అనకాపల్లి దాడి ఇన్స్టిట్యూట్ అఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్ నివారణ అవగాహనా ర్యాలీ నిర్వహించారు ఇందులో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ నరసింహం మాట్లాడుతూ 1998 లో ఎయిడ్స్ మొదటిగా వచ్చిందని దీని వలన అనేకమంది వ్యాధికి గురిఅయ్యారని తెలియజేసారు. ఎయిడ్స్ పై అపోహ వద్దు అని అవగాహనా కల్పించాలని రాక ముందే తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో NSS కోఆర్డినేటర్ A కిరణ్ కుమార్, వాలెంటీర్స్ మరియు కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

## బుద్ధి గురించి తెలుసుకోండీ

బుద్ధికి అయిదు లక్షణాలు ఉన్నాయి 1. సంశయం 2. విపర్యయం, 3. నిశ్చయం, 4. స్మృతి, 5. స్వాప.

1. సంశయం అంటే ఒక దానిలో ఇంకో దానిని చూచుట. అన్యథా జ్ఞానం. ఒక ధర్మము యందు ధర్మి ద్వయాన్ని చెప్పుట. అదా ఇదా? తాడా పామా? అనే సంశయము.

2. విపర్యయం: ఇందులో రెండు ఉంటాయి. అన్యథా జ్ఞానం, విపరీత జ్ఞానం.

అన్యథా జ్ఞానం అంటే ఒక వస్తువులో ఒక గుణం వేరుగా కనిపించుట. ఉదా: తెల్లగా ఉన్న శంఖం పచ్చగా కనిపించడం. అంటే గుణం మారింది. ధర్మిలో ధర్మం మారుట.

విపరీత జ్ఞానం. ఒక వస్తువును చూచి ఇంకో వస్తువు అనుకోవడం. తగరమును చూచి వెండి అనుకోవడం. ఇక్కడ వస్తువే మారింది. ఇక్కడ ధర్మే మారింది.

3. నిశ్చయం: ఇది ప్రమాణ రూపం. ఇది ఇంతే. శంఖము తెల్లగా ఉంది అని నిశ్చయముగా తెలియడం.

4. స్మృతి : అనుభూత విషయ జ్ఞానం స్మృతి. జరిగిన దాన్ని గుర్తుంచుకోవడం. (ఉదా: ఈ శ్లోకం ఫలాన అధ్యాయములో వచ్చింది).

5. స్వాప - బుద్ధి స్తభముగా ఉండటం స్వాప. నిద్రపోతే కలిగేది ఇదే. బుద్ధి నిద్రపోతే అసలు నిద్ర. బుద్ధి ఆలోచిస్తూ ఉంటే కలలు వస్తాయి. దాన్ని మగత నిద్ర అంటాం. బుద్ధి స్తబ్ధముగా ఉండే నిద్ర నలభై నిముషాలు చాలు.


విశాఖ సమాచారమ్
చదవండి చదివించండి
సెల్: 9393949345

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 02-12-2022


## జాతి భేదాలతో ధర్మాని వ్యతిరేకించకండి

జాతి భేదాలతో ధర్మాన్ని వ్యతిరేకిస్తూ ధర్మ ద్రోహులు అవ్వకండి. హిందూ ధర్మం జాతి నీ అనుసరించి ఉద్భవించింది కాదు హిందూ ధర్మం. జ్ఞానం మీద ఆధారపడి నడిచింది.

జన్మించిన కులం వల్ల కాదు.

(వజ్రసూచికోపనిషత్తు ప్రకారం ..)

1. ఋష్యశృంగుడు .. జింకలు పట్టుకునే జాతులకు పుట్టినవాడు.

2. కౌశికుడు .. గడ్డి కోసుకునే జాతికి చెందినవాడు.

3. జంబూక మహర్షి .. నక్కలు పట్టుకునే జాతివారు ..

4. వాల్మీకి .. ఓ కిరాతకుల జాతికి చెందిన వాడు. ఈతను రచించిన రామాయణం .. హిందువులకు పరమ పవిత్రమైన గ్రంథం. ఈయన్ని ఆదికవిని చేసి పూజిస్తారు.

5. వ్యాసుడు .. ఓ చేపలుపట్టే బెస్తజాతికి చెందినవాడు. హిందువులకు పరమపవిత్రమైన వేదములు .. ఈయన చేత విభజన చేయబడ్డవే. అందుకే ఇతణ్ణి వేదవ్యాసుడు .. అని పూజిస్తారు.

6. గౌతముడు .. కుందేళ్ల పట్టేజాతికి చెందినవాడు.

7. వశిష్టుడు .. ఓ వేశ్యకు పుట్టినవాడు. కనీసం తండ్రి ఎవరో కూడా తెలియదు. ఈతని భార్య మాదిగ స్త్రీ అయిన అరుంధతీదేవి. ఈరోజుకు కూడా నూతన దంపతులచేత అరుంధతీవశిష్టులకు నమస్కారం చేసే సాంప్రదాయాన్ని పాటిస్తున్నారు. ప్రతి పూజలోనూ హిందువులచేత .. అరుంధతీవశిష్ఠాభ్యాం నమః .. అని పూజలందుకుంటున్నారు.

వీరి కుమారుడు శక్తి. ఇతని భార్య ఓ మాదిగ వనిత .. ఛండాలాంగని. వీరికుమారుడే పరాశరుడు. ఈతను ఓ బెస్తవనిత మత్స్యగంధిని వివాహమాడి వ్యాసుణ్ణి కన్నారు.

8. అగస్త్యుడు .. మట్టి కుండల్లో పుట్టినవాడు.

9. మతంగ మహర్షి.. ఒక మాదిగవాని కుమారుడు. బ్రాహ్మణుడయ్యాడు. ఈతని కూతురే .. మాతంగకన్య .. ఓ శక్తి దేవత. కాళిదాసుతో సహా ఎందరో మహానుభావులు ఈ మాతను ఉపాసించారు. ఉపాసిస్తూ ఉన్నారు. ఈమే శ్యామలాదేవి.

ఇంకా ..

1. ఐతరేయ మహర్షి ఒక దస్యుడి మరియు కిరాతకుడి కుమారుడు .. అంటే నేటి లెక్కల ప్రకారం SC or ST. జన్మ బ్రాహ్మణుడు కాదు. కానీ అత్యున్నతమైన బ్రాహ్మణుడు అయ్యాడు. అతను వ్రాసినవే ఐతరేయ బ్రాహ్మణం మరియు ఐతరేయోపనిషత్తు. ఐతరేయ బ్రాహ్మణం చాలా కష్టమైనది. ఇది ఋగ్వేదాన్ని అర్థం చేసుకోవడానికి ఉపయోగిస్తారు.

2. ఐలుష ఋషి ఒక దాసీ కుమారుడు. అతను ఋగ్వేదంమీద రిసెర్చ్ చేసి చాలా విషయాలు కనిపెట్టాడు. అతన్ని ఋషులందరూ ఆహ్వానించి తమకు ఆచార్యుణ్ణి చేసుకున్నారు ( ఐతరేయ. బ్రా. 2.19)

3. సత్యకామ జాబాల మహర్షి ఒక వేశ్య కుమారుడు. తండ్రి పేరే కాదు.. కనీసం తండ్రి ఎవరో కూడా తెలియదు. కానీ జ్ఞానం చేత బ్రాహ్మణుడు అయ్యాడు.

ఉన్నతవంశాలలో పుట్టినవారిని కూడా వారిధర్మం నిర్వర్తించకపోతే .. వారిని నిర్మోహమాటంగా బహిష్కరించారు ... వారిలో కొందరు

1. భూదేవి కుమారుడు .. క్షత్రియుడైన నరకుడు .. రాక్షసుడైనాడు.

2. బ్రహ్మవంశజులైన హిరణ్యాక్షుడు, హిరణ్యకశిపుడు, రావణుడు,.. బ్రాహ్మణులైనా .. రాక్షసులయ్యారు ..

3. రఘువంశ మూలపురుషుడైన రఘుమహారాజు కుమారులలో ఒకడు అయిన ప్రవిద్ధుడు .. రాక్షసుడైనాడు.

4. త్రిశంకుడు క్షత్రియుడు. కానీ చండాలడు అయ్యాడు.

5. విశ్వామిత్రుడు క్షత్రియుడు.. బ్రాహ్మణుడైనాడు .. వీరి వంశస్తులే .. కౌశికస గోత్ర బ్రాహ్మణులయ్యారు. విశ్వామిత్రుని కుమారులు కొందరు శూద్రులయ్యారు.

6. నవ బ్రహ్మలలో ఒకడైన దక్ష ప్రజాపతి కుమారుడు పృషధుడు. బ్రహ్మ జ్ఞానం లేని కారణాన శూద్రుడిగా మారిపోయాడు ( విష్ణుపురాణం 4.1.14)

7. నేదిష్టుడు అనే మహరాజు కుమారుడు .. నాభుడు. ఇతనికి క్షాత్ర జ్ఞానం లేని కారణాన, వర్తక జ్ఞానం కారణాన వైశ్యుడిగా మారవలసి వచ్చింది ( విష్ణుపురాణం 4.1.13).

8. క్షత్రియులైన రథోతరుడు, అగ్నివేశ్యుడు, హరితుడు .. బ్రహ్మ జ్ఞానం వలన బ్రాహ్మణులైనారు. హరితుని పేరుమీదే .. ఇతని వంశబ్రాహ్మణులకు హరితస గోత్రం వచ్చింది (విష్ణుపురాణం 4.3.5).

9. శౌనక మహర్షి కుమారులు .. నాలుగు వర్ణాలకు చెందినవారుగా మారారు (విష్ణుపురాణం 4.8.1).

10. అలాగే గృత్సమదుడు, వీతవ్యుడు, వృత్సమతి ... వీరి కుమారులు కూడా నాలుగు వర్ణాలకు చెందినవారు అయ్యారు.

మన సనాతన ధర్మం యొక్క గొప్పతనం.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

**ప్రాంతీయ స్ట్రెస్డ్ అసెట్ రికవరీ బ్రాంచ్, నాగపూర్**

మైత్రీ విల్లోస్, రెండవ అంతస్తు, ఎంప్రెస్ మాల్ ఎదురుగా,

లోటస్ ఎలక్ట్రానిక్స్ పైన, సర్ బెజోంజి మెహతా రోడ్డు, నాగపూర్-440018

**స్థిర ఆస్తుల అమ్మకపు విక్రయ ప్రకటన**

"APPENDIX-IV-A [See proviso to Rule 6 (2) & 8 (6) & 9 (1)]

సెక్యూరిటైజేషన్ మరియు రీ కనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్ 6 (2) & 8 (6) & 9(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002తో చదవబడు అవకాశం ప్రకారం.

ఇందుమూలముగా యావన్మంది సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకముగా రుణగ్రహీత (లు), తాకట్టుదారు (లు) మరియు హామీదారు (లు)లకు తెలియజేయు సూచన ఏమనగా దిగువ తెలుపబడిన తాకట్టు పెట్టబడిన/సెక్యూరిటీ క్రెడిటార్‌చే స్వాధీనపరచుకోబడిన సంబంధిత బ్యాంక్ ఆఫ్ బరోడా అధీకృత అధికారి స్వాధీనంలో ఉన్న సెక్యూరిటీ క్రెడిటార్ గారిచే దిగువ తెలుపబడిన ఆస్తిని "ఎక్కడ ఉన్నది అలా", "ఎక్కడ ఏమి ఉన్నది అలా" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అది" ప్రాతిపదికపై దిగువ తెలిపిన ఖాతాదారు/లు యొక్క బకాయిల వసూలు నిమిత్తం వేలం వేయబడును. రుణ గ్రహీత (లు) తనఖాదారు/హామీదారు/లు/హామీ ఉంచబడిన ఆస్తి/లు/బకాయిలు/రిజర్వుధర/ఈ ఆక్షన్ తేదీ మరియు సమయం, ధరావత్తు మరియు బిడ్ పెంచు మొత్తము దిగువ తెలిపిన విధంగా యుండును.

| ఎస్ఆర్/ లాట్ నెం. | రుణగ్రహీత/లు/ హామీదారు/ తనఖాదారులు యొక్క పేరు మరియు చిరునామా | స్థిరాస్థియొక్క వివరము (తనఖాదారు/లు) | మొత్తం బకాయిలు | 1. రిజర్వు ధర 2. ధరావత్తు 3. బిడ్ పెంచు మొత్తం | ఈ-వేలం తేదీ మరియు సమయం ఈ-వేలం ప్రారంభించు సమయం నుండి ముగించు సమయం | స్వాధీన పరచుకున్న స్థితి (నిర్మాణాత్మక/ వస్తురూపేణా) | స్థిరాస్థి తనిఖీ తేదీ & సమయం |
|---|---|---|---|---|---|---|---|
| 1 | మెజర్స్ జోగ్ మా ల్యామినేట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి డైరెక్టర్లు అర్నో ఎస్‌ఎ అర్‌బి (బీస్ బ్రాంచ్ ధరమ్ పేట్) | సర్వే నెంబరు 174/10(పార్ట్), డోర్ నెం: 26-33-9/1, చైతన్య నగర్, గాజువాక మున్సిపాలిటీ యందు, చినగంట్యాడ గ్రామం రెవెన్యూ వార్డు నెంబరు 61, గాజువాక మండల్ తాలూకా మరియు విశాఖపట్నం జిల్లా (ఆంధ్రప్రదేశ్) వద్ద గల మొత్తం కొలవబడిన నిర్మాణ ప్రదేశము 141.28 చదరపు మీటర్లు (అనగా 338 గజములలో సగ భాగము/282.568చ.మీటర్లు) నివాస స్థలము మరియు భవనమునందలి మొదటి అంతస్తు. (తనఖాదారు): మెజర్స్ మనిబెన్ జయంతిలాల్ పటేల్ | రూ. 7,42,03,019.00/- * వర్తించబడని వడ్డీ మరియు ఇతర ఛార్జీలు | 1. రూ. 84,60,000/- 2. రూ. 8,46,000/- 3. రూ. 25,000/- | 20/12/2022 14:00:00 నుండి 18:00:00 వరకు | నిర్మాణము | 17/12/2022 10:00:00 నుండి 17:00:00 వరకు |

పూర్తి వివరములు, షరతులు మరియు విక్రయం యొక్క నిబంధనలు కొరకు పరిశీలించండి/దర్శించండి వెబ్‌సైట్ లింక్ https://www.bankofbaroda.in/e-auction.htm and https://ibapi.in. మరియు కొత్తాపేట బడ్జర్ల అధీకృత అధికారిని టెలిఫోన్ నెం/మొబైల్ నెం : 827 597 1189/7772088987 (సంప్రదించవలసిన ప్రధాన వ్యక్తి) వారిని సంప్రదించవచ్చును.

వివరణాత్మక షరతులు & నిబంధనలకు ఇక్కడ స్కాన్ చేయండి

తేది : 02/12/2022

ప్రదేశము : నాగ్‌పూర్

గమనిక : ఈ ప్రకటన యందు ఏవైనా లోపములు కనిపించినట్లయితే ప్రకటన యొక్క ఆంగ్ల మూలముతో సరిచూసుకోవలెను.

అధీకృత అధికారి

బ్యాంక్ ఆఫ్ బరోడా


## వార్డెన్ దంపతుల ఆత్మహత్య



అరకులోయ, (విశాఖ సమాచారమ్): అరకు వెల్లి మండలం బలగూడ పంచాయతీలో దంపతులు ఆత్మహత్య వివరాల్లోకి వెళితే బళ్ళుగూడ గర్ల్స్ హాస్టల్ లో వార్డెన్ గా విధులు నిర్వహిస్తున్న గుజ్జలి రాధా( 27 ) తన భర్త సుమన్( 32)తో విగత జీవులై మంచంపై పడి ఉండడాన్ని సిబ్బంది గుర్తించి తక్షణమే అరకు వేలి పోలీసులకు సమాచారం అందించారు సమాచారం అందుకున్న ఎస్సై సతీష్ హుటా హుటా తన సిబ్బందితో బళ్ళుగూడ చేరుకొని మృతదేహాలను పరిశీలించారు ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియలేదు తెలియ రాలేదని తెలియజేశారు.

## ప్రభుత్వం చేసిన అప్పులు ఖర్చులపై పై శ్వేత పత్రం విడుదల చేయాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** వైసిపి మూడున్నర ఏళ్ల పాలనలో 8 లక్షల కోట్లు అప్పులు చేసి సంక్షేమానికి కేవలం ఒక లక్ష యాభై వేల కోట్లు ఖర్చు చేసి మిగిలిన మొత్తాన్ని స్వాహా చేసిందని ఈ రాష్ట్రానికి ఇదేమి ఖర్మ అంటూ అనకాపల్లి జిల్లా టిడిపి పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీశ్వరరావు మండిపడ్డారు . సంక్షేమం పేరుతో చేసిన అప్పులకు సంబంధించి ఖర్చుల శ్వేత పత్రాన్ని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అభివృద్ధి సంక్షేమం ముసుగుతో లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్న వైసీపీ పాలనతో ప్రజలు విసిగిపోయారన్నారు. ఒక్కసారి ఓటేసిన పాపానికి ఇదేమి ఖర్మ రా అని ప్రజలు విసిగిపోయారని ధ్వజమెత్తారు. గురువారం అనకాపల్లి జిల్లా టీడీపీ పార్టీ కార్యాలయంలో ఇదేం ఖర్మ పోస్టర్లు నాగ జగదీశ్వరరావు బత్తుల తాతీయబాబు, పి వి జి కుమార్ ఆవిష్కరించారు. మీడియాతో మాట్లాడుతూ 2014 లో ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి నిరుపేదలకు భరోసా గా నిలిచారన్నారు వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు రుణమాఫీ అన్న క్యాంటీన్లు, సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ వంటి కానుకలతో పాటు మరో 40 రకాల పేదల సంక్షేమ పథకాలను రద్దు చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కిందన్నారు. నవరత్నాలు నవ మోసాలుగా మారిపోయాయని నాగ జగదీష్ ఆరోపించారు. ఇచ్చింది గోరంత దోపిడీ చేసింది కొండంత, నవరత్నాల పథకాలు అమలు తీరు ఉన్నదని జగదీష్ మండిపడ్డారు. పేద, మధ్యతరగతి ప్రజలు పెరిగిన ధరలను జగన్ రెడ్డి,మంత్రులు బాధలను భరించలేక తీవ్ర అసహనంతో ఉన్నారని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా గతంలో పేద బలహీన వర్గాల కోసం అహర్నిశలు కృషిచేసిన చంద్రబాబును మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని జోష్యం చెప్పారు. పేదలందరికీ ఇళ్ల పేరుతో కాంట్రాక్టర్లను, సిమెంట్ కంపెనీలను పెంచి పోషిస్తున్నారన్నారని నిర్మాణ సామాగ్రి ధరలు టిడిపి పాలనలో కంటే రెండు రెట్లు పెరిగిపోవడంతో పేదలు ఇల్లు కట్టుకోవడానికి పుస్తెలతాడు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని నాగ జగదీష్ వ్యక్తం చేశారు. అనకాపల్లి జిల్లా ఏర్పడిన తర్వాత సాగునీటి ప్రాజెక్టుల కోసం ఈ జిల్లాకు చెందిన అమర్నాథ్ ముత్యాల నాయుడు మంత్రులు గా ఒక్క రూపాయి అయినా విడుదల చేశారా అని జగదీష్ ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర జీవనాడి సుజల స్రవంతి పథకాన్ని నిర్వీర్యం చేయసారన్నారని మూడున్నర ఏళ్లలో ఈ పథకానికి సంబంధించి పూర్తిస్థాయి భూసేకరణ చేయలేని చేతగాని ప్రభుత్వం అని ఆరోపించారు. జిల్లాలో రహదారుల బాగు కోసం ప్రభుత్వం పట్టించుకునే దాఖలాలు లేవని నాగ జగదీష్ ఆరోపించారు.అనంతరం మాడుగుల ఇంచార్జ్ పీవీజీ కుమార్ మాట్లాడుతూ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో ఒక్క అభివృద్ధి పని కూడా జరగడంలేదని ఆరోపించారు.పెద్దేరు, కోణం, తాండవ, రైవాడ రిజర్వాయర్లకు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క పైసా కూడా విడుదల చేయలేదని అన్నారు. రైతులు పంట కాలువలు నిర్వహణ లేక సాగునీటి కోసం నానా యాతన పడాల్సి వస్తుందని అన్నారు. టిడిపి హయాంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు జరిగాయని వైసీపీ పాలనలో పేదలకు సరైన ఆదరణ లభించ లేదని రానున్న ఎన్నికల్లో వైసీపీ పై ఉన్న ప్రజా వ్యతిరేకతతో టిడిపికి సానుకూలంగా మారుతుందని పివిజి కుమార్ అన్నారు. చోడవరం ఇన్చార్జి బత్తుల తాతయ్య బాబు మాట్లాడుతూ వైసీపీ పాలనలో గ్రామీణ రహదారులు అధ్వానంగా మారిపోయిన పట్టించుకునే నాధుడు లేడని ప్రతిరోజు ఎమ్మెల్యేలు, ఎంపీలు తిరుగుతున్న రోడ్ లే అధ్వానంగా ఉన్న కనీసం పట్టించుకోక పోవడం వారు నిర్లక్ష్యానికి నిదర్శనం తాతీయ్య బాబు అన్నారు. గ్రామీణ రహదారులు బాగు చేయాలంటే మళ్ళీ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని నాగ జగదీష్ కుమార్ తాతయ్య బాబు అన్నారు.

## వైఎస్ ఆర్ బీమా అందజేత



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** కొన్ని రోజుల క్రితం గుండె నెప్పి కారణంగా మృతి చెందిన తిప్పన సోమేష్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి బాధిత కుటుంబానికి వైఎస్ ఆర్ భీమాను 74 వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశిరెడ్డి చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వంశి రెడ్డి మాట్లాడుతూ జీవీఎంసీ 74 వ వార్డు పరిధి సిద్దేశ్వరం గ్రామానికి చెందిన తిప్పన సోమేష్ రెడ్డి భార్య, కుమారుడుతో నివాసముంటున్న సోమేష్ మృతి చెందటం బాధాకరమైన అన్నారు. మృతుడు చాతినొప్పి వచ్చి మృతి చెందడంతో అతని కుటుంబం విషాద ఛాయలో ఆ కుటుంబానికి తీరని లోటు అన్నారు. ఇంటి యజమానిని కోల్పోయి కష్టంలో ఉన్న సోమేష్ కుటుంబ పరిస్థితి ఆ గ్రామ పెద్దలు, తక్షణమే స్పందించి వై ఎస్ ఆర్ భీమా కింద లక్ష రూపాయలు సత్వరమే అందేవిధంగా చర్యలు చేపట్టినట్లు విజ్ఞప్తి చేశారు. అందులో భాగంగా 10 వేల రూపాయలను ముందుగా అందజేసినట్లు చెప్పారు. మిగిలిన భీమా సొమ్మును వారి సొంత ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గొందేశి అప్పలరెడ్డి, భూలోక, ధనరాజు, గురుమూర్తి రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, సీ ఓ సూర్యనారాయణ సచివాలయం అడ్మిన్ నాగేశ్వరరావు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: కార్పొరేటర్



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 79 వ వార్డు లంకెలపాలెం శ్రీరంగ కాలనీలో జోనల్ కమిషనర్ పిలుపుమేరకు తడి, పొడి చెత్తలను వేరు చేసి జివిఎంసి వాహనానికి ఇవ్వాలని పరిసరాలను, పరిశుభ్రంగా ఉంచుకోవాలని గురువారం కార్పొరేటర్ రౌత్ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా వార్డు సమస్యలను కమినర్ దృష్టి కి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో శానిటరీ , సచివాలయం సిబ్బంది మరియు నాయకులు, శ్రీరంగ కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## సంక్షేమ బోర్డు పునరుద్ధరణకై పోరాటాలు సిద్ధం కండి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** భవన యితర నిర్మాణ కార్మికులు సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం పై వత్తిడి తెచ్చేందుకు కార్మికులు పోరాటాలు కు సిద్ధం కావాలని ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) జిల్లా ప్రధాన కార్యదర్శి కోన. లక్ష్మణ పిలుపు నిచ్చారు. మండలం లోని మూలపేట గ్రామం లో జరిగిన కార్మికులు సమావేశం లో ముఖ్య అతిధిగా పాల్గొన్ని మాట్లా డుతూ పాదయాత్ర లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తను అధికారం లో వచ్చిన వెంటనే భవన నిర్మాణకార్మికుల బ్రతుకు భద్రత కల్పించి వారికి సంక్షేమ బోర్డు ద్వారా గత ప్రభుత్వం కంటే మెరుగైన సంక్షేమ పథకాలు అంది స్తామని హామీ యిచ్చి,అధికారం లో వచ్చిన వెంటనే సంక్షేమ బోర్డు ను నిర్వీర్యం చేసి, పథకాలు అపి కార్మికులు కు తీవ్ర అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన ఇసుక పాలసీ పేరుతో ఇంటినిర్మాణం దారులుకు ఇసుక దొరక నిర్మాణకార్మికులు కు పని లేకుండా చేసి 35మంది కార్మికులు కు ఆకలి చావుకు జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం కారణం అయిందని అన్నారు. తక్షణమే ప్రభుత్వం సంక్షేమ బోర్డును పునరుద్ధరణ చేసి బోర్డు ద్వారా పథకాలు అందించాలనికోరారు సమావేశానికి సంఘం అధ్యక్షులు చిన్ని చిన్న అధ్యక్షత వహించగా, చీర. అప్పలరాజు, ఉప్పిలి. సత్తిబాబు, పల్లా. నర్సింగరావు, ఆదినారాయణ,జి. రాము నాయుడు, సత్తిబాబు,పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో కార్పొరేటర్ స్వాతి దాస్



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 9వ వార్డు భక్తతుకారం రామాలయం వద్ద అయ్యప్ప మిత్ర బృందం ఆధ్వర్యంలో జరుగుతున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి మిత్ర బృందం ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా జీవీఎంసీ 9వ వార్డు కార్పొరేటర్ కోరుకొండ వెంకటరత్న స్వాతి దాస్ పాల్గొని ముందుగా అయ్యప్ప స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆమె చేతుల మీదుగా అయ్యప్ప స్వాములకు అన్నదాన ప్రసాదాన్ని పడ్డించారు. స్వాతి పుట్టినరోజు సందర్భంగా పలువురు అయ్యప్ప భక్తులు, వైసీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప మిత్ర బృందం సభ్యులు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి నిత్య అన్నదాన కార్యక్రమానికి భక్తులు తన వంతు సాయాన్ని అందజేస్తున్నారని, అదేవిధంగా కార్పొరేటర్ స్వాతి దాస్ ఆర్థిక సహాయాన్ని అందజేశారని తెలిపారు. అయ్యప్ప స్వామి అన్నదాన ప్రసాదానికి ప్రతి ఒక్కరూ సహకరించి ఆర్థిక సాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిత్ర బృందం గురు స్వాములు సోమేశ్, గోపి, శ్యామ్, ఉదయ్ పాల్గొన్నారు.

## శ్రీనివాసుని కళ్యాణం..... కమనీయం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక రింగ్ రోడ్డు లో ఉన్న పెంటకోట కన్వెన్షన్ లో గురువారం జరిగిన శ్రీనివాస కళ్యాణం కన్నుల పండువ జరిగింది. బొడ్డెడ హనుమంతరావు దంపతులు నిర్వహించగా ఈ శ్రీనివాసుని కల్యాణాన్ని అన్నమాచార్య వాగ్గేయవదాయిని వ్యవస్థాపకుడు తిమ్మా పాత్రుని చక్రవర్తి నేతృత్వంలో ప్రముఖ వేద పండితుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. కళ్యాణంలో అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని బృందం ఆలపించిన అన్నమాచార్య కీర్తనలు కార్యక్రమానికి ప్రత్యేక వన్నె తెచ్చాయి. శ్రీనివాస కళ్యాణాన్ని భక్తులు తిలకించి పులకించిపోయారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులకు కళ్యాణ విందు ఏర్పాటు చేశారు.

## ఉపాధ్యాయులను అన్ని బోధనేతర పనులనుండి తప్పించాలి

**శ్రీకాకుళం, (విశాఖ సమాచారమ్):** ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుండి తప్పించడాన్ని ఏపీటిఎఫ్ స్వాగతిస్తున్నదని, ఎన్నికల విధులు, జనగణన నుండి తప్పించడం పట్ల హర్షిస్తున్నామని, అయితే మనబడి నాడు నేడు పనుల నుండి, మరుగుదొడ్ల ఫోటోలు తీయడం నుండి, మధ్యాహ్న భోజన పథక నిర్వహణ నుండి, మధ్యాహ్నం భోజన పథకం యొక్క ఫోటోలు తీయడం నుండి, కొన్ని యాప్ ల నిర్వహణ మరియు అప్లోడ్ ల నుంచి తప్పించవలసినదిగా ఏపీటీఎఫ్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు మజ్జి మదన్మోహన్, ప్రధాన కార్యదర్శి బల్ల సుభాష్ బాబు ఒక ప్రకటనలో కోరారు. ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుండి తప్పించాలని ఏపీటీఎఫ్ దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నదని వారు పేర్కొన్నారు.

## డ్యాన్స్ ఇనిస్టిట్యూట్ ప్రారంభించిన రత్నాకర్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన నాగూర్ డాన్స్ ఇన్స్టిట్యూట్ ను వైకాపా అనకాపల్లి పార్లమెంటరీ పరిశీలకుడు దాడి రత్నాకర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డాన్స్ ఇన్స్టిట్యూట్ యాజమానులు నాగూర్ కు శుభాకాంక్షలు తెలియజేసి మంచి అభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాండ్రేగుల శ్రీరామ్, కోరుకొండ రాఘవ, అల్ల ప్రవీణ్, సురేష్ మాస్టర్ , శివ మాస్టర్, చందు మాస్టర్, గణేష్ మాస్టర్, మాధురి నాయుడు, వేగి దొరబాబు, కోరుబిల్లి పరి, కోటిపల్లి శ్రీను, రేభక ఇంద్ర కుమార్, సాయిరాజ్, నందారపు కుమార్, దొడ్డి రాము, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్రప్రభుత్వం తీరని అన్యాయం చేస్తోంది




**పిఠాపురం, (విశాఖ సమాచారమ్):** సిఐటియు భవన నిర్మాణ కార్మికులు ఆధ్వర్యంలో పిఠాపురం 29 31 వ వార్డు సచివాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాను ఉద్దేశించి సిఐటియు కార్యదర్శి కుంచే చిన్న భవన నిర్మాణకార్మిక సంఘం ప్రెసిడెంట్ డి సత్యనారాయణ మాట్లాడుతూ భవన నిర్మాణకార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన అన్యాయం చేస్తోందని గతంలో ఏదైతే పరిహారాలు కోసం కార్మికులు పెట్టుకున్న దరఖాస్తులు నేను చెప్పేంతవరకు క్లైములు ఇవ్వద్దు కొత్త క్లైములు తీసుకోవద్దు అని జగన్ మోహన్ రెడ్డి గారు 12 14 సర్క్యులర్ జారీ చేసి నిలుపుదల చేయడం జరిగింది జగన్మోహన్ రెడ్డి గారు తండ్రి రాజశేఖర్ రెడ్డి పరిపాలనలో సంక్షేమ పథకాలు వీరికి వచ్చేవి తండ్రి ఆశయాలను కాలరాస్తూ జగన్మోహన్ రెడ్డి పరిపాలన చేస్తున్న దాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిలుపుదల చేసిన సంక్షేమ పథకాలు వెంటనే విడుదల చేయాలని అలాగే సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేసి కొత్త క్లైములు తీసుకోవాలని అలాగే భవన నిర్మాణ కార్మికులకు పిల్లల పెళ్లిళ్లకు 10వ తరగతి నిబంధన పెట్టడం చాలా దుర్మార్గమైన చర్య అని తెలియజేస్తూ వెంటనే పదవ తరగతి నిబంధనం తొలగించాలని భవన నిర్మాణ కార్మికులు అందరికీ కూడా పెళ్లి కానుక వర్తింప చేయాలని వెల్ఫేర్ బోర్డు నిధులు తరలించకపోయిన 1600 కోట్ల రూపాయలు తిరిగి బోర్డుకి జమ చేయాలని. 60 సంవత్సరాలు దాటిన నిర్మాణ కార్మికులకు వృద్ధాప్య పెన్షన్ నిర్మాణ కార్మికుడు చనిపోతే భార్యకువితంతు ఫెంక్షన్ అందచేయాలని సుప్రీంకోర్టు తీర్పుని అమలు చేయాలని తదిత డిమాండ్ల సాధనకై ఈ ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం సచివాలయ గ్రూపు అడ్మిన్ వారికి సమస్యలతో కూడుకున్న వినతి పత్రం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు భవనిర్మాణ కార్మిక సంఘం నాయకులు. జి.వీరబాబు .ఏ మోహనాచార్యులు .కొయ్యల రమణ .ఎస్ సత్తిబాబు. గోపాల కృష్ణ.నాగేశ్వరరావు. సత్తి బాబు. . గాంధీ. శంకర్.ప్రకాష్. ప్రసాద్. కిరణ్.,విష్ణు.సూర్య ప్రకాశ్ రావు.తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు వైకుంఠ ద్వారదర్శనం..!!



తిరుమల తిరుపతి దేవస్థానం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. తాజాగా సమావేశమైన పాలక మండలి భక్తులకు శ్రీవారి దర్శనంలో వెసులుబాటు కలిగిస్తూ నిర్ణయాలు ప్రకటించింది. అదే సమయంలో శ్రీవారు కొలువై ఉన్న ఆనంద నిలయానికి బంగారు తాపడం పనులు నిర్వహించాలని నిర్ణయించారు. స్వామివారికి భక్తులు సమర్పించిన బంగారంతోనే తాపడం పనులు పూర్తిచేస్తామని టీటీడీ ఛైర్మన్ వెల్లడించారు. ఇక..వీఐపీ బ్రేక్ దర్శనాల సమయంలో మార్పులు చేసారు. వైకుంఠ ద్వార దర్శనం పైన కీలక నిర్ణయం తీసుకున్నారు.

వైకుంఠ ద్వారం ద్వారా శ్రీవారి దర్శనం.. జనవరి 2 నుంచి పది రోజుల పాటు శ్రీవారి వైకుంఠ ద్వారం దర్శనం ద్వారా భక్తులకు శ్రీవారి దర్శనం కల్పించాలని బోర్డు నిర్ణయించింది. రోజూ ఆన్ లైన్ ద్వారా 25 వేలు, ఆఫ్ లైన్ లో 50 వేల ప్రత్యేక ప్రేవేశ దర్శనా టోకెన్లు జారీ చేయనున్నట్లు టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి ప్రకటించారు. దీంతో పాటు వీఐపీ బ్రేక్, శ్రీవాణి ట్రస్టు దాతలకు కలిపి రోజుకు 80 వేల మందికి వైకుంఠ ద్వార దర్శనం కల్పించనున్నట్లు వెల్లడించారు. తిరుపతిలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి జనవరి 1 నుంచి 10 రోజులు పాటు ఆఫ్ లైన్ టికెట్లు ఇస్తామని వివరించారు. టోకెన్లు లేని భక్తులు తిరుమల వచ్చినా వైకుంఠ ద్వారా దర్శనం కల్పించలేమని స్పష్టం చేసారు. జనవరి 2న వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వయంగా వచ్చే వీఐపీ లకు మాత్రమే బ్రేక్ దర్శనం కల్పిస్తామని ప్రకటించారు.

**దర్శన సమయాల్లో మార్పు..** బ్రేక్ దర్శన సమయాన్ని ఉదయం 7.30 నుంచి 8 గంటల మధ్య ప్రారంభించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా టీటీడీ ఉద్యోగులకు బహుమతి ఇవ్వాలని నిర్ణయించారు. అదేవిధంగా కాంట్రాక్ట్ ఉద్యోగుల జీతాల పెంపుపై ఆలయ ఈవో ధర్మారెడ్డి ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ఫిబ్రవరి 23 వ తేదీన బాలాలయ పనులు ప్రారంభిస్తామని, 6 నెలల కాల వ్యవధిలో బాంగారు తాపడం పనులు పూర్తి చేస్తామని టీటీడీ ఛైర్మన్ చెప్పారు. బంగారు తాపడం పనులు నిర్వహించే సమయంలో ఆలయం దర్శన విధానంలో మార్పులు చేయవలసి వస్తుందని చెప్పుకొచ్చారు.నందకం అతిధి గృహంలో 2.95 కోట్లతో అధునాతనమైన ఫర్నీచర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు టీటీడీ ఛైర్మన్ తెలిపారు.

ఆలయాలకు నిధులు కేటాయింపు.. టీటీడీ పరిధిలోని ఆలయాలకు..అతిధి గృహల మరమ్మత్తులకు బోర్డు సమావేశంలో నిధులు కేటాయించారు. ఘాట్‌రోడ్ లో 9 కోట్ల రూపాయల వ్యయంతో క్రాష్ బ్యారియర్‌ను.. అదేవిధంగా బాలాజీ కాలనీలో 3 కోట్ల రూపాయల వ్యయంతో స్థానికుల నివాసాలకు మరమ్మత్తులు చేయాలని నిర్ణయించారు. రూ 3.8 కోట్ల రూపాయల వ్యయంతో పద్మావతి అతిధి గృహంతో గదులకు మరమ్మత్తులకు బోర్డు ఆమోదం తెలిపింది. జమ్ములో ఆలయ నిర్మాణం పనులకు 7 కోట్ల రూపాయలు కేటాయించారు. రూ 3.3 కోట్ల వ్యయంతో స్విమ్స్ ఆసుపత్రిలో హాస్టల్ గదుల ఏర్పాటు తో పాటుగా.., తిరుపతిలో తాతయ్య గుంట అమ్మవారి ఆలయ అభివృద్ధి కోసం 3.7 కోట్లు కేటాయించాలని టీటీడీ నిర్ణయించింది.

## స్మగ్లింగ్ చేస్తున్న ఎర్ర చందనం దుంగల కోసం.. తిరుపతిలో పుష్ప సినిమా మాదిరి ఛేజింగ్!!



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎర్రచందనం స్మగ్లింగ్ చాప క్రింద నీరులాగా కొనసాగుతూనే ఉంది. ఏపీలో ఎర్రచందనం స్మగ్లింగ్ జరుగుతున్న తీరు అధికారులకు విస్మయాన్ని కలిగిస్తోంది. ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో వీరి ఆగడాలకు అడ్డు కట్ట వెయ్యటం పోలీసులకు, టాస్క్ ఫోర్స్ అధికారులకు పెద్ద సవాల్ గా మారింది. అంతర్రాష్ట్ర స్మగ్లర్లు మాత్రమే కాదు అంతర్జాతీయంగా కూడా స్మగ్లర్లు రెచ్చిపోతున్నారు. ఎర్రచందనం దుంగలను ఎవరికీ అర్థం కాకుండా సీక్రెట్ గా గమ్య స్థానాలకు చేరుస్తున్నారు. ఇక తాజాగా చిత్తూరు జిల్లాలో ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్న ముఠాను చేజ్ చేసి పోలీసులు పట్టుకున్నారు.

తిరుపతిలో పోలీసులు, టాస్క్ ఫోర్స్ అధికారులు ఎంత నిఘా పెట్టినా సరే ఎర్రచందనం స్మగ్లింగ్ కొనసాగుతోంది. గుట్టుచప్పుడు కాకుండా ఎర్రచందనం స్మగ్లర్లు అక్రమ రవాణాకు పాల్పడుతున్నారు. తాజాగా లగేజీ ముసుగులో అక్రమంగా ఎర్రచందనం రవాణా చేస్తున్న ముఠాను పోలీసులు సినీ ఫక్కీలో ఛేదించారు. అచ్చం పుష్ప సినిమా మాదిరి జరిగిన ఈ ఛేజింగ్ లో పోలీసులు 44 మంది కూలీలను అరెస్ట్ చేశారు. 21 కిలోమీటర్ల మేర స్మగ్లర్లను పట్టుకోవడం కోసం పోలీసులు సాగించిన ఛేజింగ్ స్థానికంగా హాట్ టాపిక్ అయింది.

తిరుపతి జిల్లాలో లగేజి ముసుగులో అక్రమంగా ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్నారన్న సమాచారంతో పోలీసులు సాగించిన వేటలో 44 మంది కూలీలను అరెస్ట్ చేశారు. మొత్తం కూలీల నుంచి 11 గొడ్డళ్లు, 32 రంపాలు, ఒక అశోక్ లేలాండ్ లారీ, మారుతి డిజైర్ వాహనం, భారత్ బెంజ్ లారీ ని స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 2632 కిలోల బరువున్న 81 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. సుమారు ఈ ఎర్రచందనం దుంగల విలువ రెండు కోట్ల రూపాయలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు. త్వరలో ఎర్రచందనం కింగ్ పిన్స్ ను పట్టుకుంటామని చెబుతున్న పోలీసులు, ఈ ఘటనలో పట్టుబడిన వారిని విచారిస్తున్నారు.

అయితే ఎర్రచందనం దుంగల స్మగ్లింగ్ పై తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి స్పందించారు. ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతామని, ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. ఎర్రచందనం దుంగల స్మగ్లింగ్ కు పాల్పడితే చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పోలీసులు ఎంతో ధైర్యసాహసాలతో ఎర్రచందనం స్మగ్లింగ్ కు పాల్పడుతున్న వారిని పట్టుకున్నారని ఎస్పీ తెలిపారు. ఇందులో సత్యనారాయణ, స్వామి నాథన్‌లు ప్రధాన ముద్దాయిలని ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి వెల్లడించారు.

# రైతులకు మస్కా కొట్టిన వైసీపీ ప్రభుత్వం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మాది రైతు పక్షపాతి ప్రభుత్వం మని చెప్పుకున్నా జగన్ రెడ్డి రైతులకు సున్నా వడ్డీ రాయితీ 80 శాతం మందికి మస్కా కొట్టారని తెలుగుదేశం పార్టీ నాయకులు కొణతాల వెంకటరావు వైసీపీ ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో 65 లక్షల మంది రైతులు ఉంటే వారిలో పది లక్షల మంది కూడా లబ్ది పొందలేకపోతున్నారని అర్హత ఉన్న రైతులు వడ్డీరాయితీ సాధించలేకపోతున్నారని ప్రతి ఏటా రైతులు గగ్గోలు పెడుతున్న వైసిపి ప్రభుత్వం దృష్టి పెట్టడం లేదని లక్ష నుండి మూడు లక్షల వరకు పంట రుణాలపై తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో పావలా వడ్డీ పథకం ఇచ్చారని వైసిపి ప్రభుత్వం ఆ పథకానికి మంగళం పాడిందని పైగా సున్నా వడ్డీ కింద ఏటా 3000 కోట్లు ఇవ్వవలసి ఉండగా 2019-20 లో రైతులకు చెల్లించింది 418 కోట్లు మాత్రమేనని అలాగే 2020-21లో 158 కోట్లు మాత్రమే విడుదల చేసి జగన్ రెడ్డి ప్రభుత్వం రైతులకు మొండి చేయి చూపిందని వెంకటరావు మండిపడ్డారు. ఇక విద్యా దీవెన పథకం విద్యార్థి విద్యార్థినికి ఇవ్వవలసిన ఫీజు రీయంబర్స్మెంట్ నిధులు విడుదలలో జాప్యం చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను ఆందోళనకు గురి చేస్తుందని క్రమం తప్పకుండా ఏ త్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికం అయిన వెంటనే చెల్లిస్తామని చెప్పిన ప్రభుత్వం ఫీజులు విడుదల సందర్భంగా ఇచ్చిన ప్రకటన ప్రభుత్వం గొప్పలకు పోయిందని కానీ గత ఏడాది త్రైమాసికం ఈ ఏడాది మొదట త్రైమాసికం 1400 కోట్లు ఏమయ్యాయో ప్రభుత్వం ప్రకటన చేయాలని ఆ నిధులు విడుదల చేస్తారా లేక ఆశలు వదులుకోవాలా కాలేజీ యాజమాన్యానికి తల్లిదండ్రులకు పడుతున్నారని వెంకటరావు వ్యాఖ్యానించారు. నిన్నమదనపల్లి సభలో 2022 జూలై - సెప్టెంబర్ త్రైమాసికానికి నిధులు విడుదల చేశామని ప్రభుత్వ ప్రకటనతో రెండు త్రైమాసిక నిధులు పరిస్థితి ఏమిటని? విద్యార్థి విద్యార్థినిల్లో ప్రశ్నార్ధకంగా ఉందని వెంకటరావు అన్నారు.2020-21 విద్యా సంవత్సరానికి సంబంధించి చివరి క్వార్టర్ ఫీజులను ప్రభుత్వం ఇవ్వలేదని కోవిడ్ కారణంగా తరగతిలు జరగనందున ఇవ్వవలసిన అవసరం లేదని ప్రభుత్వ కాలేజీ యాజమాన్యాలకి ఎగ్గొట్టిందని దీని మూలంగా కాలేజీ యాజమాన్యాలు విద్యార్థులు నుండి బలవంతంగా వసూలు చేశారని గతంలో వలే ఇప్పుడు కూడా చివర క్వార్టర్ నగదు కు ఎగనామం పెడతారేమోనని అనుమానాలు తల ఎత్తుతున్నాయని ప్రభుత్వ యాజమాన్యాలు బాగానే ఉన్నా మధ్యలో విద్యార్థులు తల్లిదండ్రులు తీవ్రంగా నష్టపోతున్నారని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు.

## జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం ఎందుకు జరుపుకుంటారో తెలుసా ?



జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం అన్నమాట. ప్రతీ ఏడాది డిసెంబర్ 2 వ తేదీన ఈ నేషనల్ పాల్యూషన్ కంట్రోల్ డే జరుపుకుంటారు. ఈ ఏడాది జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవానికి మరొక రోజే మిగిలి ఉన్న నేపథ్యంలో ఈ రోజుకు ఉన్న ప్రత్యేకత, ప్రాధాన్యత, చరిత్ర నేపథ్యం ఏంటో ఒకసారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. నేషనల్ పాల్యూషన్ కంట్రోల్ డే. అంటే జాతీయ కాలుష్య నివారణ దినోత్సవం అన్నమాట. ప్రతీ ఏడాది డిసెంబర్ 2 వ తేదీన ఈ నేషనల్ పాల్యూషన్ కంట్రోల్ డే జరుపుకుంటారు. ఈ ఏడాది జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవానికి మరొక రోజే మిగిలి ఉన్న నేపథ్యంలో ఈ రోజుకు ఉన్న ప్రత్యేకత, ప్రాధాన్యత, చరిత్ర నేపథ్యం ఏంటో ఒకసారి తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. భోపాల్ గ్యాస్ దుర్ఘటన గురించి అందరికీ తెలిసిందే. 1984లో డిసెంబర్ 2, 3 తేదీల్లో రాత్రి జరిగిన ఈ ఘోర దుర్ఘటనలో చనిపోయిన వారిని స్మరించుకుంటూ ప్రతీ ఏడాది అదే తేదీ అయిన డిసెంబర్ 2 న జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. భోపాల్‌లోని యూనియన్ కార్బైడ్ కెమికల్ ఫ్యాక్టరీ నుంచి మిథైల్ ఐసోసైనేట్ (%వీ×జ%) అనే విష రసాయనాలు లీకైన కారణంగా ఈ ఘటన చోటుచేసుకుంది.ప్రతీ ఏడాది కాలుష్యంతో ప్రపంచ మానవాళికి జరిగే నష్టాన్ని తెలియజెప్పేందుకే నేషనల్ పాల్యూషన్ కంట్రోల్ డేను నిర్వహిస్తున్నారు. జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవాన్ని నిర్వహించడం వెనుకున్న మరో లక్ష్యం ఏంటంటే.. పౌరులు కాలుష్యానికి వ్యతిరేకంగా పోరాడేలా వారికి అవగాహన కల్పించడమే.

జాతీయ కాలుష్య నియంత్రణ దినోత్సవానికి ముందుగా సెంట్రల్ పాల్యుషన్ కంట్రోల్ బోర్డు కాలుష్యంపై పలు గణాంకాలు విడుదల చేసింది. ఈ ఏడాది నవంబర్‌లో ఢిల్లీలో జరిగినంత గాలి కలుషితం గత ఏడు సంవత్సరాల్లో ఎన్నడూ జరగలేదని జాతీయ కాలుష్య నివారణ మండలి పేర్కొంది.

## ఎంఎల్ఎస్ గోదాముల ఆకస్మిక తనిఖీ



**విజయనగరం:** జిల్లాలోని ఎంఎల్ఎస్ గోదాములు, బఫర్ గొడౌన్లను సివిల్ సప్లయిస్ అధికారులు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పౌర సరఫరాల కమిషనర్ ఆదేశాల మేరకు, ఆ శాఖ విజిలెన్స్ డిసి నారదముని, భారత ఆహార సంస్థ మేనేజర్ ఉమామహేశ్వరి ఆధ్వర్యంలో ఈ దాడులు జరిగాయి. దీనిలో భాగంగా విజయనగరం ఎంఎల్ఎస్ పాయింట్‌ను, కెఎల్‌పురంలోని బఫర్ గొడౌన్‌ను తనిఖీ చేశారు. స్టాకు రికార్డులను, నాణ్యతను పరిశీలించారు. ఈ తనిఖీల్లో జిల్లా పౌర సరఫరా అధికారి మధుసూదనరావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ మీనాకుమారి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్ఐసి కృష్ణ రిటైర్మెంట్ ఫంక్షన్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక ఉప్పల చంద్రశేఖర్ కళ్యాణ మండపంలో ఎల్ఐసి డెవలప్మెంట్ ఆఫీసర్ వీ కృష్ణ రిటైర్మెంట్ ఫంక్షన్ ఘనంగా జరిగింది. కార్యక్రమంలో కృష్ణ సేవలను ప్రశంసిస్తూ ఎల్ఐసి అనకాపల్లి శాఖ అధికారులు, డెవలప్మెంట్ ఆఫీసర్లు ఏజెంట్లు, సిబ్బంది కృష్ణ దంపతులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, మాజీ కౌన్సిలర్లు పలకా రాము, పాండ్రంకి సత్య రావు, అన్నపూర్ణ బ్యాంక్ మాజీ ఛైర్మెన్ బాబి, వెంపరాల శర్మ, పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు కార్యక్రమంలో పాల్గొని కృష్ణా దంపతులను ఘనంగా సత్కరించారు

## 2వ తేదీన మంత్రి బొత్స సత్యనారాయణ జిల్లాకు రాక

**విజయనగరం:** రాష్ట్ర విద్యా శాఖ మంత్రి బొత్స సత్యనారాయణ శుక్రవారం జిల్లాకు వస్తున్నారు. మంత్రి శుక్రవారం ఉదయం 7 గంటలకు నగరంలోని తన నివాసానికి చేరుకుంటారు. ఉదయం 10 గంటలకు గుర్ల మండలం నాగళ్ల వలసలో ఆర్టీసీ బస్సు సర్వీసును ప్రారంభిస్తారు. 11 గంటలకు శ్రీకాకుళం చేరుకొని పార్టీ సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1.00 గంటలకు నగరానికి చేరుకొని 1.30 గంటలకు అంబటి సత్రం వద్ద ఒక కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 3 గంటలకు జిల్లాలోని శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, ఎం.పి.లతో గజపతినగరం ఎమ్మెల్యే నివాసంలో సమావేశం నిర్వహిస్తారు. సాయంత్రం 7-00 గంటలకు ఎస్ - కన్వెన్షన్ లో మాజీ ఎమ్మెల్యే శ్రీమతి శోభ హైమవతి కుమారుని వివాహ వేడుకలో పాల్గొంటారు.

3వ తేదీన సాయంత్రం 7 గంటలకు నగరంలోని మెట్రో ఫంక్షన్ హల్ లో, 7-30 గంటలకు జగన్నాథ ఫంక్షన్ హాలులో జరగనున్న వివాహాలకు మంత్రి హాజరు కానున్నారు.

## తడి పొడి చెత్తలపై అవగాహన కల్పించిన కార్పొరేటర్ రౌత్ శ్రీనివాస్

**గాజువాక, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 79 వా వార్డు లంకల పాలెం శ్రీరంగ కాలనీ పరిసర ప్రాంతాలలో తడి, పొడి చెత్తలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జీవీఎంసీ 79 వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ , గాజువాక జోనల్ కమిషనర్ పి సింహాచలం పాల్గొని తడి పొడి చెత్తలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వార్డ్ తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్ మాట్లాడుతూ తడి పొడి మరియు ప్రమాదకరమైన చెత్త లను వేరు చేసి, జి వి ఎం సి వాహనానికి అందజేయాలని తెలియపరిచారు . అలాగే మీ పరిసరాలను, పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం గాజువాక జోనల్ కమినర్ మాట్లాడుతూ మీ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని, లేనియెడల పలు సీజనల్ జ్వరాలు వచ్చే అవకాశం ఉందని గ్రహించి ప్రతి ఒక్కరు పరిశుభ్రం పాటించాలని పిలుపునిచ్చారు. కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జీవీఎంసీ శానిటర్ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అవగాహన పెంచుకుందాం... ఎయిడ్స్ వ్యాధిని తరిమికొడదాం



**విజయనగరం:** సంపూర్ణ అవగాహన పెంచుకోవటం ద్వారానే ఎయిడ్స్ వ్యాధిని తరిమికొట్టగలమని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.హెచ్.వి. లక్ష్మీ కుమారి పేర్కొన్నారు. సిగ్గు, బిడియం వీడాలని.. ఒక వేళ సమస్యలో చిక్కుకుంటే ఇతరులతో పంచుకొని పరిష్కరించుకోవాలని సూచించారు. దురదృష్టశాత్తూ ఎవరైనా బాధితులుగా మారితే వారి పట్ల ఎవరూ వివక్ష చూపరాదని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కొత్తపేటలో ఉన్న యూపీహెచ్‌సీ లో ఎయిడ్స్ కంట్రోల్ విభాగం ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని, ఎయిడ్స్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్యారోగ్య శాఖ పరిధిలో ఉన్న సహాయక ఫోన్ నెంబర్ 1097పై విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఎయిడ్స్ బాధితులు ఎవరికైనా న్యాయ సహాయం కావాలంటే జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ఏ సమయంలో అయినా సంప్రదించవచ్చని ఈ సందర్భంగా ఆమె సూచించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న చర్యల వల్ల ప్రజల్లో విస్తృత అవగాహన కలిగి ఎయిడ్స్ వ్యాధి తగ్గుముఖం పట్టిందని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డా. ఎస్.వి. రమణ కుమారి అన్నారు. మానసికంగా దృఢంగా ఉండటం వల్ల ఎయిడ్స్ బారి నుంచి తప్పించుకోవచ్చని ఆర్టీవో ఆదినారాయణ హితవు పలికారు. సాంఘిక ఆచారాలను, సంప్రదాయాలను అర్థం చేసుకుంటూ చెడు అలవాట్లకు ప్రభావితం కాకుండా ఉంటే ప్రశాంతమైన జీవనం సాగించవచ్చని ఎయిడ్స్ వంటి మహమ్మారి మన దరిదాపులకు కూడా రాదని జిల్లా యువజన అధికారి విక్రమాధిత్య, అదనపు డీహెం & హెచ్‌వో, జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారి డా. రామేశ్వరి ప్రభు పేర్కొన్నారు.

కార్యక్రమంలో భాగంగా ఎయిడ్స్ వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ నాటిక ప్రదర్శించారు. అనంతరం వివిధ పాఠశాలల నుంచి సంస్థల నుంచి వచ్చిన పిల్లలకు నిర్వాహకులు పుస్తకాలు, బ్యాగులు ఉచితంగా అందజేశారు.

# ధాన్యం కొనుగోలు పరిశీలించిన కలెక్టర్, జెసి



**పార్వతీపురం, (విశాఖ సమాచారమ్):** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్ గురు వారం స్వయంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. జిల్లా కలెక్టర్ పార్వతీపురం మండలం పుట్టురు గ్రామంలో పరిశీలించగా, జాయింట్ కలెక్టర్ కొమరాడ మండలం అర్తాంలో పరిశీలించారు. క్షేత్రస్థాయిలో కొనుగోలు, రవాణా, నాణ్యత, తేమ పరీక్షలు నిర్వహణ, సిబ్బంది లభ్యత తదితర అంశాలను వివరంగా పరిశీలించారు. అందులో సమస్యలు, నివారణ ఏవిధంగా చేపట్టాలి అనే అంశాన్ని స్వయంగా తెలుసుకున్నారు. సమస్యలను సిబ్బందికి అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు పక్కాగా జరగాలని ఆయన పేర్కొన్నారు. జిల్లాలో 306 రైతు భరోసా కేంద్రాలు ఉండగా ఏ, బి, సి కేటగిరీలలో 188 రైతు భరోసా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని ఆయన వివరించారు. ఇందులో పి.ఏ.సి ల ఆధ్వర్యంలో 106, గిరి వెలుగు ఆధ్వర్యంలో 12, జిసిసి ఆధ్వర్యంలో 19, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో 4, రైతు ఉత్పాదక సంఘం (ఎఫ్.పి.ఓ) ఆధ్వర్యంలో 47 ఉన్నాయని తెలిపారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యతా ప్రమాణాలు చూసే పరికరాలను సరఫరా చేసామని చెప్పారు. రవాణా, హమాలీ లను ప్రభుత్వమే ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రైతులు గిట్టుబాటు ధరకు మాత్రమే విక్రయించాలని ఆయన సూచించారు. రైతులు అనవసరంగా నష్టపోరాదని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె. రాబర్ట్ పాల్, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ఎం. దేవుళ్ల నాయక్, వ్యవసాయ ఎడి వెంకటేష్, వ్యవసాయ అధికారి రేఖ, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలుగు సినీ మార్గ దర్శకుడు' నాగిరెడ్డి జయంతి .(డిసెంబర్ 2)

బి నాగిరెడ్డి గా పేరు బడ్డ బొమ్మిరెడ్డి నాగిరెడ్డి ఓ ఎన్ టి ఆర్, ఓ యస్వీ అర్, ఓ పద్మనాభం, ఓ సూర్యకాంతం నీ...మహోన్నత నటులుగా తీర్చిదిద్ది. మాయాబజార్, పాతాళ భైరవి, గుండమ్మ కథ వంటి ఉత్తమ కళా ఖండాలు నిర్మించి... తెలుగు చలన చిత్ర పరిశ్రమను నడిపించి తెలుగు వెండి తెరను తనదైన శైలిలో సుసంపన్నం చేసిన దర్శకులు వీరు. వీరు 1912 డిసెంబర్ 2 న కడప లో జన్మించారు. విద్యార్థిగా పురాణ కథలు వీరి జీవితాన్ని ప్రభావితం చేశాయి. చెన్నైలో విద్యను ఆపేసి కుటుంబం వ్యాపారం చేపట్టారు. అది యుద్ధకాలంలో దెబ్బతిన్నది. ప్రింటింగ్ ప్రెస్ ప్రారంభించారు. వీరికి చక్రపాణి తో స్నేహం కుదిరి 'చందమామ' పత్రిక ప్రారంభించారు. 'విజయా' చిత్ర సంస్థ ప్రారంభించి సినిమా నిర్మాణ రంగంలోకి దిగారు. ఎలాంటి కథనైనా తన సృజనాత్మక శైలితో సినేరియో రాసుకునేవారు. 1954 లో మొదట 'చంద్రహారం' సినిమా ప్రారంభించారు.




ఆ తరువాత తీసిన మిస్సమ్మ, మాయాబజార్, అప్పు చేసి పప్పు కూడు, గుండమ్మకథ మొదలగు చిత్రాలు విజయా వారి కీర్తి ప్రతిష్టల్ని పెంచాయి. మరెన్నో సినిమాలు తీసిన వీరికి మిత్రుడు చక్రపాణి మరణం తర్వాత చిత్ర సీమ పై ఆసక్తి తగ్గింది. వీరికి 1987లో భారత ప్రభుత్వం దాదాసాహెబ్ ఫాల్కే అవార్డ్ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం రఘుపతి వెంకయ్య నాయుడు అవార్డు నిచ్చి సత్కరించింది. ఎన్నో పదవులు, అవార్డ్ లు పొందిన బి ఎన్ రెడ్డి కి ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేట్ ఇచ్చి గౌరవించింది. ఈయన ఫిబ్రవరి 25 న కన్నుమూశారు.

డా. జొన్నకూటి ప్రమోద్ కుమార్
పైడిమెట్ట, 9490833108.

# గురజాడ వారి వర్ధంతి సందర్భంగా

"బ్రతుకు పూల బాట కాదు అది పరవశించి పాడుకునే పాట కాదు. దోబూచులాడుతుంది విధి మనతో, దొంగాట లాడుతుంది బ్రతుకులతో."..

ఆ సందేశాలను గమనిస్తే ఎందరో మహానుభావుల జీవిత పుటల్లో దాగిఉన్న అక్షర సత్యాలు. మనకు తెలిసిన గురజాడ కులవివక్షత తీవ్రంగా ఉన్న ఆ రోజుల్లో, సాంఘిక దురాచారాన్ని ధైర్యంగా ఎదుర్కొన్న అసమాన్యుడు. తన సాహితీ అస్త్రంతో సమాజంపై కరవాలాన్ని ఎక్కుపెట్టిన ధైర్యశాలి. నవయుగ వైతాళికుడుగా, మహాశక్తి గా కీర్తింపబడిన గురజాడ ను మరో వైపునుండీ మరో కోణం నుండీ చూస్తే, పరిశీలిస్తే, జీవితాన్ని దగ్గరనుండీ, బ్రతుకు బాధలన్నిటినీ దిగమ్రింగీ, అంత: సంఘర్షణలకు లోనై ఆత్మ స్థైర్యం కొల్పోని వ్యక్తిగా, జీవితమంతా నిట్టూర్పులమయంగా, సుఖ:దుఖాల పడుగు పేకగా తన జీవిత వస్త్రంలోని అన్ని విషాద రంగులను చూసిన మామూలు వ్యక్తి. అయితే ఆయనకు ఎంత పెద్ద దెబ్బ తగిలినా, బాధాకరమైన దాని మొదటి శరాఘాతపు తాకిడి నుండీ తేరుకుని నిర్భయంగా అడుగులు ముందుకు వేస్తూ తనదైన ధోరణిలో అపహాస్యం చేసి బ్రతుకు బాట లో నిత్యం ఎదురయ్యే మరో ఒత్తిడి కి సిద్ధం అయిన సాధారణ వ్యక్తే. ఆయన జీవితంలో ఎదుర్కొన్న కొన్ని విషాద సంఘటనలు ఆయన పై ఎంత తీవ్రగా ప్రభావం చూపించాయో అని పరిశీలిస్తే :

1892 సంవత్సరంలో అతను ఎంత గానో ప్రేమించిన తమ్ముడు శ్యామల రావు హఠాన్మరణం. వయసుకు మించిన తెలివి తేటలు గల శ్యామలరావు విద్యార్థి దశలోనే 12వ ఏటనే ఆంగ్లంలో గేయాలు రాసి అందరి మన్ననలు పొందేవారట. ఒక విధంగా గురజాడలో కవిత్వపు ఆశలనెన్నో రేపినతడు శ్యామలరావే. ఆతని ప్రేరణతో రెండు మూడు గేయాలు కూడా జంట కవిత్వం చేసెనట. మద్రాసులో లా కాలేజీ లో చదువుతున్న సమయంలో జబ్బుపడి తన 25వ ఏట మరణిస్తే ఆ ప్రచండమైన అదురుపాటుకు కొన్ని నెలలుపాటు ఎందుకూ పనికి రాకుండా నిర్వికార స్థితి కి లోనయ్యాడు.. అదే సమయంలో ఆతని పోషణ లో ఉన్న పెద్ద బావమరిది చెడు మార్గాలు పట్టి, తాగుడు, జూదం, వేశ్యా లోలుడై, పోలీసుల వలయంలో చిక్కుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ గౌరవం మంట కలిసి పోవడంతో, ఆ భ్రష్టుని వల్ల కలిగిన తీవ్రమైన అఘాతాంతో ఆతని తల్లి తండ్రుల అకాల మరణం- వెరసి విషాద దు:ఖమయ వాతావరణం గురజాడను మానసికంగా కృంగతీసెను.

1892-97 కు మధ్య కాలంలో అటు ఎన్నో ఆటుపోట్లను జీవితంలో ఎదుర్కొన్నా, మునురుతున్న నిశీధి చీకట్లలో రెండు కాంతి రేఖలు ఉదయించడం: ఒకటి -తాను శ్రీ ఆనంద గజపతి మహారాజు ప్రాద్బలం తో కన్యాశుల్కం రచన, ప్రదర్శన, ప్రచురణ, విశేష ఆదరణ, రెండు- మిక్కిలిగా ప్రభావితుడవుతూ ఆ మహారాజు గారితో గాఢానుబంధం పెంచుకోవడం.

గురజాడ వారి దృష్టిలో భూపతుల వారు ముగ్ధ మోహన రాకుమారుడు, ఆడవారు, అందగత్తెల సైతం వెనుకకు తిరిగి మరీ చూసే జగన్మోహనుడు. సకల విద్యా పారంగతుడు. సంగీతం, సాహిత్యం, సంస్కృత పాండిత్యం, టెన్నిస్, క్రికెట్ గుర్రపుస్వారీ లాంటి అన్నిటిలో ప్రావీణ్యుడు, ఎనిమిది భాషల బహుభాషావేత్త. జీవితం ఎన్నో మలుపులకు లోను అవుతూ అనుభవాల పాఠాల్ని నేర్పుతూ ఎన్నో దారుల గుండా తీసుకుపోతూ నిరంతరం సాగిపోతూనే ఉంటుంది. అటువంటి మలుపులో ఆతనికి మరొక విషాదం అతిగా అభిమానించే శ్రీ అనంద గజపతుల వారి సతీమణి రాణీ వనజాకుమారి 1896 లో మరణం అదీ నిస్సంతుగా. తరువాతి కాలంలో ఆనంద గజపతి గారి జీవితం పెడత్రోవ పట్టడం..1897 మే 23 నాటి తెల్లవారు ఝామున స్వైర విహారుడు గజపతి ఒక దుర్ఘటన కారణంగా మరణించడం..దుఖ భరితమైన ఆ సంవత్సరం విషాదంగా ముగియడం అన్నిటినీ అతను డైరీ లో వేదనాభరితుడై "ఒక గొప్ప వెలుగు ప్రపంచం నుండీ నిష్క్రమించింది" అని రాసుకున్నారు.

చివరిగా ఆయనలో ఉన్న కళల నన్నింటికీ దూరంగా ఉంచినది శ్రీ ఆనంద గజపతి మహారాజు మరణానంతరం జ్ఞాతులైన పూసపాటి వంశస్థులు మహారాణి అలక్ రాజేశ్వరి గారికి దత్తత అధికారం లేదని విజయనగర సంస్థానంకు సన్నిహిత భాగాహారులమంటూ, జ్యేష్ట వారసత్వ పద్ధతి ప్రకారంగా వారసుని నిర్ణయించి దత్తుడైన 4వ విజయరామ గజపతిని తొలగించీ సంస్థానం తమ ఆధీనం చేయమని కోరుతూ వారు విశాఖ జిల్లా కోర్టులో వేసిన "పెద్ద దావా". ఆ దావా యుద్ధం కంటే పెద్ద సంచలనం సృష్టించింది ఆ రోజుల్లో తొమ్మిది సంవత్సరముల పాటు (1897-1902) గురజాడ తనలో ఉన్న అన్ని కళలకు, సాహితీ రచనకు దూరమయ్యారు. దేశంలోని ప్రతిష్టులైన లాయర్లు, కోర్టుల చుట్టూ తిరుగుతూ, క్షుద్రమైన అసూయలు, కుతంత్రాలు, ఇంకా అసహ్యకరమైన ఎన్నో రాజకీయ పరిణామాలు అన్నిటినీ ఎదుర్కొని దావా లో గెలుపు పొందిన తరువాత కూడా ప్రబలిన దావాలనాన్ని రాజీ అనే మంత్రదండంతో 1913 లో అతి చాకచక్యంతో శ్రీయుతులు తాతా సుబ్బరాయ శాస్త్రి, నిడదవోలు సుందరం పంతులు, దేశిరాజు జగన్నాథం, రాష్ బిహారి, నారాయణ దాసు, యనమండ్ర నారాయణ మూర్తి గార్ల సహకారంతో ఆర్పగలిగేరు. ఆ గెలుపులో గురజాడకు, విధేయుడు, సమరుడు, శ్రద్ధావంతుడు, కర్మఠుడైన రాజోద్యోగిగా ప్రశంసలు రావడం వాస్తవమే గాని ఆయన నిజ జీవితంలో చాలా అంత:సంఘర్షణలకి లొను అయ్యారనే చెప్పుకోవాలి. ఆ దావా సమయంలోనే అలక రాజేశ్వరీ దేవి మరణం, 1905 లో గురజాడ వారి తండ్రి రామదాసు గారు ఎద్దులబండ్లో వాగు దాటేటప్పుడు జరిగిన ప్రమాదంలో దుర్మరణం, కన్యాశుల్కం పై నాటి భాషా వ్యతిరేకుల దాడి ఇవన్నీ పరిశీలిస్తే గురజాడ వారి బాట పూలబాట కాదు అని మనం గమనించాలి. అయితే ఆ ఉద్యమ దాడిలో, పవిత్రంగా యుద్ధం చేశారు గురజాడ వారు నాటి ఛాందస పండిత యోధులతో. తన చిన్న నాటి నేస్తం శ్రీ గిడుగు వేంకట రామ మూర్తి (రావుసాహెబ్) అండతో సుధీర్ఘ పోరాటం సాగించిన గురజాడ చివరకు అందరికీ "గురు జాడ" ను సృష్టించేరు.


VEDA BHARATHA PARIKRAMA YATRA
21.12.2022-21.01.2023(Pushyamasam)



I. ANDHRA PRADESH
1. Saptarushi charitable trust
2. Simhachalam
3. Annavaram
4. Yanam
5. Murumulla
6. Amalapuram
7. Ravulapalem
8. Eluru
9. Vijayawada
10. Srisailam
11. Karnool
12. Mahanandi
13. Yaganti
14. Mantralaya
15. Ahobilam
16. Nellore
17. Srikalahasti
18. Tirupathi
19. Kanchipuram
20. Eluru
21. Arunachalam
22. Chidambaram
23. Jambukeswar
24. Koyambathur

II. KERALA
25. Palakkad
26. Kalady

III. KARNATAKA
27. Sringeri
28. Murudeswar
29. Shivamogga

IV. MAHARASHTRA
30. Kolhapur
31. Mahabaleswar
32. Pune
33. Bheemashankar

V. MADHYAPRADESH
34. Maheswar
35. Omkareswar
36.Ujjain

VI. GUJARAT
37. Bhavnagar
38. Somanath
39. Dwaraka
40. Nageswar

VII. RAJASTAN
41. Udaypur
42. Jaipur

VIII. HARYANA
43. Brahmasarovar
44. Kurukshetra

IX. JAMMU&KASHMIR
45. Shankaracharya hills
46. Anantnag
47. Sindhuriver
48. Dal Lake
49. Kheer Bhavani Temple
50. Sringeri Constructed temple
51.Lalchowk

X. HIMACHAL PRADESH
52. Dharmasala

XI. UTTARAKHAND
53. Haridwar
54. Rishikesh
55. Joshimath
56. Jageswar

XII. UTTARA PRADESH
57. Naimisharanya
58. Ayodhya
59. Prayagraj
60. Mirzapur
61. Varanasi

XIII.CHATTISGARH
62. Amarkantak
63. Bilaspur
64. Raipur

XIV. ODISHA
65. Bhuvaneswar
66. Konark
67. Puri

XV. ANDHRAPRADESH
68. Sompeta
69. Itchapuram
70. Srikakulam
71. Vijayanagaram
72. Visakhapatnam

Organaised by
SAPTARUSHI CHARITABLE TRUST (26/2009)
Contact +91 94923 41294



VEDA BHARATHA PARIKRAMA YATRA
21.12.2022-21.01.2023(Pushyamasam)
SAPTARUSHI CHARITABLE TRUST (26/2009)
Sriramnagar,peddagollapalem,sabbavaram(MD),V.S.P-531035
ROUTE MAP & DAY TO DAY SCHEDULE

| sl.no | Temples& Spiritual places | Spiritual Activites | Day & Date |
|---|---|---|---|
| 1. | Saptarushi charitable trust Simhachalam, Annavaram | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day1 21.12.2022 Wednesday |
| 2. | Yanam, Murumulla Amalapuram, Ravulapalem | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day2 22.12.2022 Thursday |
| 3. | Eluru, Vijayawada | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day3 23.12.2022 Friday |
| 4. | Srisailam,Mahanandi, Yaganti,Mantralaya,Karnool | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day4 24.12.2022 Saturday |
| 5. | Ahobilam, Nellore, Srikalahasti | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day5 25.12.2022 Sunday |
| 6. | Tirupathi, Kanchipuram | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day6 26.12.2022 Monday |
| 7. | Velluru, Arunachalam, Chidambaram | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day7 27.12.2022 Tuesday |
| 8. | Jambukeswar, Koyambathur Palakkad, Kalady | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day8 28.12.2022 Wednesday |
| 9. | Sringeri, Murudeswar, Shivamogga | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day9 29.12.2022 Thursday |
| 10. | Kolhapur, Mahabaleswar, Bheemashankar | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day10 30.12.2022 Friday |
| 11. | Maheswar, Omkareswar, Ujjain | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day11 31.12.2022 Saturday |
| 12. | Nishkalnk(Bhavnagar) | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day12 01.01.2023 Sunday |
| 13. | Somanath, Dwaraka, Nageswar | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day13 02.01.2023 Monday |
| 14. | Udaypur | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day14 03.01.2023 Tuesday |
| 15. | Jaipur | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day15 04.01.2023 Wednesday |
| 16. | Brahmasarovar, Kurukshetra | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day16 05.01.2023 Thursday |
| 17. | Jammu | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day17 06.01.2023 Friday |

for more details 9492341294



VEDA BHARATHA PARIKRAMA YATRA
21.12.2022-21.01.2023(Pushyamasam)
SAPTARUSHI CHARITABLE TRUST (26/2009)
Sriramnagar,peddagollapalem,sabbavaram(MD),V.S.P-531035
ROUTE MAP & DAY TO DAY SCHEDULE

| sl.no | Temples& Spiritual places | Spiritual Activites | Day & Date |
|---|---|---|---|
| 18. | Shankaracharya hills, Dal Lake Anantnag,Sindhuriver | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day18 07.01.2023 Saturday |
| 19. | Kheer Bhavani Temple, Lalchowk,Sringeri Constructed temple | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day19 08.01.2023 Sunday |
| 20. | Dharmasala | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day20 09.01.2023 Monday |
| 21. | Haridwar, Rishikesh | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day21 10.01.2023 Tuesday |
| 22. | Joshimath | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day22 11.01.2023 Wednesday |
| 23. | Jageswar | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day23 12.01.2023 Thursday |
| 24. | Naimisharanya, Ayodhya | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day24 13.01.2023 Friday |
| 25. | Prayagraj, Mirzapur, Varanasi | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day25 14.01.2023 Saturday |
| 26. | Amarkantak, Bilaspur | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day26 15.01.2023 Sunday |
| 27. | Raipur | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day27 16.01.2023 Monday |
| 28. | Bhuvaneswar, Konark | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day28 17.01.2023 Tuesday |
| 29. | Puri | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day29 18.01.2023 Wednesday |
| 30. | Sompeta, Itchapuram | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day30 19.01.2023 Thursday |
| 31. | Srikakulam, Vijayanagaram | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day31 20.01.2023 Friday |
| 32. | Visakhapatnam, saptarushi vedapatasala | Chaturveda parayanam's, Nityadeva-tarchana, Abhisheka, Sakaladevata Homam& Gayatri Anustanam's | Day32 21.01.2023 Saturday |

for more details 9492341294

# రాత్రి 9 గంటల తర్వాత భోజనం చేస్తే.. ఈ సమస్యలు వస్తాయ్ జాగ్రత్త..!



డిన్నర్ లేట్‌గా చేస్తే.. త్వరగా జీర్ణం కాదు. దీని కారణంగా అనేక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. మీకూ ఈ అలవాటు ఉంటే.. వెంటనే మానుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. రాత్రి 9:00 గంటల తర్వాత డిన్నర్ చేస్తే.. ఆరోగ్యానికి హాని కలుగుతుందని %చీజదీ×% చేసిన పరిశోధనలో వెల్లడైంది. నిద్రకు, భోజనానికి మధ్యలో కనీసం రెండు గంటల గ్యాప్ ఉండయం చాలా ముఖ్యం. భోజనం తిన్నవెంటనే నిద్రపోతే.. ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. సాయంత్రం 6 నుంచి రాత్రి 8 గంటల మధ్యలో డిన్నర్ పూర్తి చేయాలని నిపుణులు చెబుతున్నారు. రాత్రిపూట ఆలస్యంగా తినడం వల్ల మలబద్ధకం, గ్యాస్, రక్తంలో చక్కెర పెరగడం, ఊబకాయం, గుండె జబ్బులు వంటి అనేక అరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

**జీర్ణక్రియ సమస్యలు వస్తాయ్..**

రాత్రిపూట మన ఆహార అలవాట్లు.. జీర్ణక్రియపై ఎఫెక్ట్ చూపుతుంది. రాత్రి పూట ఆలస్యంగా భోజనం చేస్తే.. డైరెక్ట్‌గా వెళ్లి పడుకుంటాం. భోజనం చేసిన తర్వాత ఎలాంటి యాక్టివిటీ ఉండదు. దీని వల్ల తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం కాదు. ఎసిడిటీ, కడుపు ఉబ్బరం, గ్యాస్ట్రిక్, ఇతర జీర్ణవ్యవస్థ సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

**బరువు పెరుగుతారు..**

రాత్రిపూట భోజనం ఆలస్యంగా చేస్తే.. బరువు పెరిగే అవకాశం ఉంది. సమయానికి ఆహారం తీసుకోకపోవడం వల్ల.. శరీరంలో జీవక్రియ మందగిస్తుంది. జీవక్రియ నెమ్మదిగా ఉంటే.. కేలరీలు సరిగ్గా బర్న్ కావు, శరీరంలో ఫ్యాట్ పెరగడం ప్రారంభమవుతుంది. భోజనానికి, నిద్రపోవడానికి మధ్య రెండు గంటల గ్యాప్ ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

**బీపీ పెరుగుతుంది..**

పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన పరిశోధన ప్రకారం, రాత్రి ఆలస్యంగా తినడం వల్ల అధిక బీపీ, డయాబెటిస్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. రాత్రి డిన్నర్ ఆలస్యంగా తింటే.. రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. రక్తంలో కొవ్వును పెంచుతుంది. దీంతో గుండె జబ్బుల ప్రమాదం మరింతగా పెరుగుతుంది.

**నిద్రలేమి సమస్య..**

రాత్రిపూట ఆలస్యంగా తింటే.. నిద్రలేమికి దారితీస్తుంది. రాత్రిపూట నిద్రసరిగ్గా రావడం లేదని.. చాలా మంది కంప్లైంట్ చేస్తూ ఉంటారు. దీనికి ప్రధాన కారణం.. రాత్రిపూట ఆలస్యంగా తినడం. డిన్నర్ లేట్‌గా తింటే.. ఆహారం సరిగ్గా జీర్ణం కాదు.. ఇది నిద్రలేమికి దారి తీస్తుంది.

**జ్ఞాపకశక్తి తగ్గుతుంది..**

రాత్రిపూట ఆలస్యంగా భోజనం చేస్తే.. మెదడుపై ప్రభావం పడుతుంది. కాలిఫోర్నియా లాస్ ఏంజిల్స్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ఎలుకలపై చేసిన పరిశోధనలో నిద్రవేళలో ఆహారం తిన్న ఎలుకల జ్ఞాపకశక్తిపై తీవ్ర ప్రభావం చూపింది. అలాగే నేర్చుకునే సామర్థ్యం కూడా తగ్గిపోతుంది.

**ఈ సమస్యలకు దారి తీస్తుంది..**

రాత్రిపూట ఆలస్యంగా భోజనం చేస్తే.. మలబద్ధకం, తలనొప్పి వంటి సమస్యలు తలెత్తుతాయి. జీర్ణక్రియ సరిగా లేకపోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు అందక శక్తి స్థాయి తక్కువగా ఉంటుంది. మీరు రోజంతా యాక్టివ్‌గా ఉండలేరు. మీ స్టామినా తగ్గే అవకాశం ఉంది.

# మన ఆహారంలో ఈ పోషకాలు ఉండేలా చూసుకోవాలి



ఈ రోజుల్లో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారి సంఖ్య బాగా పెరుగుతోంది. నిశ్చల జీవనశైలి, చెడు ఆహార అలవాట్లు, శారీరక శ్రమ లేకపోవడం, నిద్రలేమి, ఒత్తిడి కారణంగా.. డయాబెటిస్, అధికబరువు, మెటబాలిక్ సిండ్రోమ్, థైరాయిడ్, హైపర్‌టెన్షన్, కొన్ని రకాల క్యాన్సర్ల ముప్పును పెంచుతున్నాయి. ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ వహిస్తే తర్వాత తీవ్ర వ్యాధులుగా మారే ప్రమాదం ఉంది. 2030 నాటికి, ప్రపంచ మరణాలలో 70 శాతం దీర్ఘకాలిక జీవనశైలి వ్యాధులు కారణమవుతాయని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో.. ప్రతి ఒక్కరూ వారి లైఫ్‌స్టైల్‌పై శ్రద్ధ వహించాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రతి ఒక్కరూ వారి డైలీ రొటీన్‌లో కొన్ని మార్పులు చేసుకుంటే.. ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చని సూచిస్తున్నారు. ముఖ్యంగా మనం తీసుకునే ఆహారంలో కొన్ని పోషకాలు కచ్చితంగా ఉండేలా చూసుకుంటే.. మన ఆరోగ్యం పదిలంగా ఉంటుందని అంటున్నారు.

**ఫైబర్.. జీర్ణవ్యవస్థను రక్షిస్తుంది..** ఫైబర్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. వయస్సు పైబడే కొద్దీ.. జీర్ణక్రియ సమస్యలు అధికం అవుతాయి. ఫైబర్-రిచ్ ఫుడ్ తీసుకుంటే.. జీర్ణక్రియ సమస్యలు దూరం అవుతాయి. ఫైబర్ జీర్ణాశయంలో ఎక్కువసేపు ఆహారం అక్కడే ఉండేలా చేస్తుంది. కడుపు నిండిన భావన కలిగిస్తుంది. ఆహారం త్వరగా జీర్ణం కాకుండా చూస్తూ రక్తంలోకి గ్లూకోజు నెమ్మదిగా వెళ్లేలా చేస్తుంది. మలబద్ధకం, మొలలు, బుడిపెలు, క్యాన్సర్ వంటి పెద్దపేగు సమస్యల నివారణకు ఫైబర్ సహాయపడుతుంది. ఫైబర్ మన బరువు నియంత్రణలో ఉండటానికి సహాయపడుతుంది. గుండె ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. మీ డైట్‌లో పొట్టుతీయని ధాన్యాలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి.

**కాల్షియం..** మనం హెల్తీగా ఉండాలంటే.. ఎముకలూ స్ట్రాంగ్‌గా ఉండాలి. ఎముకలు దృఢంగా, ఆరోగ్యంగా ఉండాలంటే.. తగినంత కాల్షియం తీసుకోవాలి. మీ డైట్‌లో కాల్షియం అధికంగా ఉండే ఆహారం తీసుకోండి. పాలు, పెరుగు, చిక్కటి మజ్జిగ, పన్నీర్, రాగిలో కాల్షియం, ఆకు కూరల్లో కాల్షియం అధికంగా ఉంటుంది.

**పొటాషియం..** మనం ఆరోగ్యంగా ఉండటానికి.. ఎముకలతో పాటు కండరాలను దృఢంగా ఉంచుకోవడం కూడా చాలా ముఖ్యం. పొటాషియం కండరాలను, నాడులను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. ఆహారం జీర్ణం కావటంనూ పొటాషియం ముఖ్యపాత్ర పోషిస్తుంది. ఇది గుండె ఆరోగ్యానికీ మేలు చేస్తుంది. పొట్టుతీయని ధాన్యాలు, మాంసం, చిక్కుళ్లు, పండ్లు, కూరగాయల్లో పొటాషియం మెండుగా ఉంటుంది. డ్రై ఫ్రూట్స్, అరటిపండ్లు, అవకాడోలు, సిట్రస్ పండ్లు, బంగాళదుంపలలోనూ పొటాషియం అధికంగా ఉంటుంది.

**జింక్..** యాంటీ బాడీలలో కీలకంగా వ్యవహరించే జింక్, తెల్ల రక్తకణాలను ఉత్పత్తి చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తుంది. దీనికి గాయాలను త్వరగా నయం చేసే శక్తి ఉంది. జీర్ణ వ్యవస్థకు సంబంధించిన సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. చర్మం, శిరోజాల సంరక్షణలోనూ కీలక పాత్ర వహిస్తుంది. శరీరంలో ఎలాంటి ఇన్ఫెక్షన్లు రాకుండా కాపాడుతుంది. మన డైట్‌లో జింక్ రిచ్ ఫుడ్స్ తీసుకుంటే.. ఇమ్యూనిటీ పెరుగుతుంది. . రెడ్ మీట్, సీఫుడ్, బీన్స్, చేపలు, గుడ్లు, నట్స్, సెనగలు, బెర్రీస్‌లో జింక్ పుష్కలంగా ఉంటుంది.

**యాంటీ ఆక్సిడెంట్స్..** హానికరమైన క్రిములు, వైరస్‌ల నుంచి శరీరాన్ని రక్షించడానికి, ఫ్రీ రాడికల్స్ నుంచి దూరంగా ఉంచడానికి యాంటీ ఆక్సిడెంట్స్ చాలా ముఖ్యం. ప్రతిరోజూ ఒకటిన్నర కప్పుల పండ్లు తీసుకుంటే.. మన శరీరానికి తగినంత యాంటీఆక్సిడెంట్లు అందుతాయి. వీటి ద్వారా అనేక రకాలు విటమిన్లు, ఫ్లేవనాయిడ్లు కూడా శరీరానికి అందుతాయి.

# ఈ 'క్లస్టర్ తలనొప్పి'ని మాత్రలు లేకుండా నియంత్రించవచ్చు!



తలనొప్పి చాలా మందిని ఇబ్బంది పెట్టే విషయం. ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో ఎవరూ చెప్పలేరు. దీంతో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు బాధితులుగా మారుతున్నారు. కానీ తేలికపాటి అనిపించే అనేక తలనొప్పులు తరచుగా తీవ్రంగా ఉంటాయి. ఇలా ఎన్నో రకాలుగా జాగ్రత్తలు తీసుకోకుంటే అది మీ ఆరోగ్యాన్ని రోజురోజుకు నాశనం చేస్తుంది. తలనొప్పికి చాలా కారణాలు ఉన్నాయి.

తలనొప్పి తరచుగా ఇతర అనారోగ్యాల వల్ల వస్తుంది. అయితే ముందుగా చేయాల్సిన పని అసలు కారణాలను గుర్తించి చికిత్స చేయడమే.

నేడు వచ్చే తలనొప్పుల్లో అరవై శాతం మైగ్రేన్ వల్లనే వస్తున్నది. అయితే క్లస్టర్ తలనొప్పి కొంచెం సమస్యగా ఉంటుంది. దీనినే సగం తలనొప్పి లేదా ఒక్కసైడ్ తలనొప్పి అంటారు. చాలా మందికి సగం తలనొప్పి వస్తుంది. అంటే తలనొప్పి ఒక భాగంలో మాత్రమే వస్తుంది. ఇది సాధారణ టెలనిటిస్ కంటే ఎక్కువ బాధించేది. ఇది ఎందుకు వస్తుంది? పరిష్కారాలు ఏమిటో చాలా మందికి తెలియదు. కాబట్టి, ఎందుకు సగం తలనొప్పి? దీనికి పరిష్కారాలు ఏమిటి అనే ప్రశ్నకు ఇక్కడ సమాధానం ఉంది.

క్లస్టర్ తలనొప్పి అంటే ఏమిటి? క్లస్టర్ తలనొప్పికి పరిష్కారం వెతకడానికి ముందు, అది ఏమిటో గుర్తించండి. ఈ రకమైన తలనొప్పి చాలా అరుదు. ఈ తలనొప్పి కంటి వెనుక తీవ్రమైన నొప్పితో కూడి ఉంటుంది. ఈ తలనొప్పి పదిహేను నిమిషాల నుండి చాలా గంటల వరకు ఉంటుంది. దీనికి పరిష్కారం వెతుకుతున్నప్పుడు, ఇది క్లస్టర్ తలనొప్పిగా గుర్తించబడుతుంది. కొంతమందికి ఎనిమిది లేదా పది వారాల వరకు ఈ తలనొప్పి ఉంటుంది. ఈ రకమైన తలనొప్పి యొక్క ముఖ్యమైన లక్షణాలు కళ్ళు నీరు మరియు ముక్కు కారటం. ఈ తలనొప్పులు ప్రతిరోజూ ఒకే సమయంలో మొదలవుతాయి.

కారణాలేంటి? సగం తలనొప్పికి మూల కారణం కడుపు. సగం తలనొప్పికి కడుపులోని ఆమ్లాలే మూలకారణం. ఎసిడిటీ ఎక్కువగా ఉన్నప్పుడు తలనొప్పి పెరుగుతుంది. చాలా తక్కువ నిద్రపోవడం లేదా ఎక్కువ నిద్రపోవడం కూడా మైగ్రేన్‌కు కారణం కావచ్చు. ఎండలో నడవడం వల్ల కూడా సగం తలనొప్పి వస్తుంది. దీనికి తోడు పెద్ద మొత్తంలో శబ్దం, ఘాటు వాసనకు సగం తలనొప్పి వస్తుంది.

పరిష్కారాలు ఏమిటి? మరింత తీవ్రమైన తలనొప్పిని క్లస్టర్ తలనొప్పిగా పరిగణిస్తారు. అందువల్ల, ఈ పరిస్థితులను పరిష్కరించడానికి మీరు చల్లగా తలకు ఏదైనా మర్దన చేసుకోవచ్చు. కాస్త ఐస్ తీసుకుని గుడ్డలో చుట్టి నుదుటిపై అప్లై చేయాలి. ఇది చల్లబరచడం ద్వారా ఏదైనా తీవ్రమైన తలనొప్పి నుండి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. కనీసం ఐదు నిమిషాల పాటు ఉంచడం ద్వారా, తలనొప్పిని పూర్తిగా తొలగించడంలో సహాయపడుతుంది. జలుబు ఎక్కువగా ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

మసాజ్ చేయడం వల్ల ఇలాంటి తలనొప్పి నుంచి బయటపడవచ్చు. ఇది క్లస్టర్ తలనొప్పి అని నిర్ధారించుకున్న తర్వాత, తల వైపు చిన్నగా మసాజ్ చేయడం ద్వారా ప్రారంభించవచ్చు. ఇలా కనీసం ఐదు నుంచి పది నిమిషాల పాటు నిరంతరంగా చేయవచ్చు. ఇలా చేయడం వల్ల మీ స్కాల్ప్ కు రక్త ప్రసరణ పెరిగి తల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇది మంచి ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంది. కాబట్టి మనం సందేహం లేకుండా ఈ సమస్యను పరిష్కరించవచ్చు.

నూనెను ఉపయోగించినప్పుడు కానీ మనం కొన్ని ప్రత్యేకమైన నూనెలను ఉపయోగించినప్పుడు అది మన తలనొప్పిని పూర్తిగా వదిలించుకోవడానికి సహాయపడుతుంది. కర్పూరం తులసి నూనెను రుద్దడం వల్ల మీకు అలాంటి సమస్యలు ఉంటే వాటిని దూరం చేసుకోవచ్చు. ఇది మీకు తక్షణ ఉపశమనం కలిగిస్తుంది. కర్పూరం తులసి నూనెను నుదిటిపై రుద్దడం వలన మీ తలనొప్పి నుండి త్వరగా ఉపశమనం పొందవచ్చు.

లావెండర్ నూనె లావెండర్ ఆయిల్ ను నుదుటిపై అప్లై చేయడం వల్ల మీ తలనొప్పి నుండి ఉపశమనం పొందవచ్చు. లావెండర్ ఆయిల్ ను నుదుటిపై రాసుకుని పది నిమిషాల పాటు అలాగే ఉంచవచ్చు. ఇది తలనొప్పి నుండి త్వరగా బయటపడటానికి మరియు మీ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. లావెండర్ ఆయిల్ రాసుకోవడం తలనొప్పికి మాత్రమే. కాబట్టి ఈ పరిస్థితుల నుంచి బయటపడేందుకు మనం ఈ నూనెను ఉపయోగించవచ్చు.

నీరు పుష్కలంగా త్రాగాలి తలనొప్పికి ప్రధాన కారణాలలో డీహైడ్రేషన్ ఒకటి. దాన్ని వదిలించుకోవడానికి పుష్కలంగా నీరు త్రాగాలి. ఇది నిర్జలీకరణం వంటి అసౌకర్యం నుండి మిమ్మల్ని ఉపశమనం చేస్తుంది మరియు తలనొప్పికి త్వరగా ఉపశమనం ఇస్తుంది. మీరు తగినంత నీరు త్రాగకపోతే, అది మీకు అనేక అసౌకర్యాలను కలిగిస్తుంది. కాబట్టి చాలా జాగ్రత్తగా ఉండండి. డీహైడ్రేషన్ వల్ల తలనొప్పులు రావడమే కాకుండా అనేక ఆరోగ్య సమస్యలు కూడా వస్తాయి.

వేడినీళ్లు తాగితే కడుపులో పిత్తం తగ్గుతుంది వేడి సమస్యలను పరిష్కరించడం వలన మీ సమస్యలు చాలా వరకు తగ్గుతాయి. అంటే, కడుపులో పిత్తం తక్కువగా ఉంటుంది, కానీ తలనొప్పి తగ్గుతుంది. రోజూ ఉదయాన్నే నిద్రలేచి వేడినీళ్లు తాగితే కడుపులో పిత్తం తగ్గుతుంది. అలా కాకపోతే తెల్ల ఉల్లిపాయ, జీలకర్ర తీసుకోండి. ముందుగా జీలకర్రను మెత్తగా రుబ్బుకోవాలి. తర్వాత ఉల్లిపాయను కోసి పిండుకుని రసం తీసుకోవాలి. ఈ రసాన్ని ముక్కుకు పట్టించాలి. దీన్ని త్వరగా పరిష్కరించవచ్చు.

యోగా చేయండి యోగా చేయడం వల్ల అన్నింటికీ మేలు జరుగుతుంది. ఇది మీకు శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని అందిస్తుంది. దాని ద్వారా ఆరోగ్యానికి హాని కలిగించే అన్ని ఆటంకాలను దూరం చేసుకోవచ్చు. తలనొప్పి నుండి ఉపశమనం పొందడానికి మనం రోజూ యోగా చేయవచ్చు. అందువల్ల, అటువంటి పరిస్థితులకు పరిష్కారాలను కనుగొనడానికి మనం యోగా చేయవచ్చు.

# ముఖంపై మచ్చలున్నాయా.. ఇవి రాయండి ఇట్టే పోతాయ్..



**ఇన్‌ఫ్లమేషన్..** ముఖంపై వచ్చే డార్క్ ప్యాచెస్‌కి ఇన్‌ఫ్లమేషన్ కూడా ఓ కారణమే. దీని వల్ల డార్క్ ప్యాచెస్ వచ్చి చూడ్డానికి మచ్చల్లా ఏర్పడతాయి. ఇది ఎగ్జిమా, మొటిమలకి కారణమవుతుంది.

నీరు తక్కువగా తీసుకోవడం కూడా చర్మ సమస్యలకి కారణమని చెప్పొచ్చు. నీరు సరిగ్గా తీసుకోకపోవడం వల్ల డార్క్ ప్యాచెస్ ఏర్పడతాయి. కాబట్టి ఏ సీజన్ అయినా నీరు ఎక్కువగా తీసుకోవడం అలవాటు చేసుకోండి. దీనివల్ల స్కిన్ హీల్ అవుతుంది.

కొన్నిసార్లు మనం తీసుకునే మందుల వల్ల కూడా చర్మ సమస్యలు కూడా వస్తాయి. ముఖ్యంగా డయాబెటిస్ వేసుకునే ట్యాబ్లెట్స్ మెలనిన్ ఉత్పత్తిపై ప్రభావం చూపిస్తుంది. దీని కారణంగా ముఖంపై పిగ్మంటేషన్, నల్ల మచ్చలు ఏర్పడతాయి.

ముఖంపై ఏర్పడే మచ్చలు తగ్గాలంటే ఫేషియల్ ఆయిల్ తీసుకుని మసాజ్ చేస్తుండాలి. రెగ్యులర్‌గా ఆయుర్వేదిక్ ఆయిల్ అయినా చందన్, కోకొనట్, కుంకుమాది తైలం వంటివాటిని తీసుకుని మసాజ్ చేయాలి. వీటి వల్ల చర్మంపై మచ్చలు తగ్గడమే కాకుండా చర్మం మెరుస్తుందని ఆయుర్వేద ఎక్స్‌పర్ట్స్, టిఎసికో ఫౌండర్ శ్రీధ సింగ్ చెబుతున్నారు.

అదే విధంగా.. ఇంట్లోనూ కొన్ని పదార్థాలతోనూ చర్మాన్ని మెరిపించొచ్చు. లైకోపీన్ ఎక్కువగా ఉండే టమాటాని తీసుకుని వాటిని ఎండవల్ల కమిలిపోయిన చర్మంపై రుద్దడం వల్ల నల్లని మచ్చలు, పిగ్మంటేషన్ తగ్గి చర్మం మెరుస్తుంది. ఇది అప్లై చేశాక 20 నిమిషాల తర్వాత కడిగేయాలి.

**పసుపుతో ప్యాక్..** కొద్దిగా పసుపు తీసుకుని అందులో పెరుగు, శనగపిండి కలిపి థిక్ పేస్ట్‌లా చేయాలి. దీనిని ఫేస్‌ప్యాక్‌లా వేయాలి. ముఖానికి ప్యాక్ వేసి ఆరగానే గోరువెచ్చని నీటితో కడగాలి.

**పప్పు..** మైసూర్ పప్పుతో కూడా ప్యాక్ వేసుకోవడం వల్ల చర్మంపై ఉన్న మచ్చలు తగ్గుతాయి. దీనినే ఎర్ర కందిపప్పు అంటారు. ఇందుకోసం 50 గ్రాముల ఎర్ర కందిపప్పుని తీసుకుని నీటిలో పోసి నానబెట్టాలి. ఇప్పుడు దీనిని మెత్తని పేస్ట్‌లా చేసి ముఖంపై అప్లై చేయాలి. దీని వల్ల చర్మంపై ఉన్న నల్ల మచ్చల్ని తగ్గిస్తుంది.

**సన్‌స్క్రీన్..** అదే విధంగా రెగ్యులర్‌గా సన్‌స్క్రీన్ అప్లై చేయడం కూడా స్కిన్ డ్యామేజ్ నుంచి తప్పించేలా చేస్తుంది. దీనిని అప్లై చేయడం వల్ల ప్రమాదకరమైన యూవీ రేడియేషన్ తప్పించుకోవచ్చు. ఇందుకోసం పీఏ ప్రొటెక్షన్ ఉన్న సన్‌స్క్రీన్‌ని తీసుకుని రెగ్యులర్‌గా అప్లై చేస్తుంటే పిగ్మంటేషన్, ఎర్లీ ఏజింగ్, నల్లని మచ్చలకి కారణమయ్యే యూవీఏ కిరణాల నుంచి తప్పించుకోవచ్చు.

# ఆహారం మింగలేకపోతున్నారా?



శరీరానికి శక్తిని ఇచ్చేది ఆహారం. అది ద్రవ రూపంలోని ఆహారం అయినా, ఘన రూపంలోని ఆహారం అయినా అది నోటి ద్వారా జీర్ణాశయంలోకి వెళ్తేనే అది జీర్ణమై శరీరానికి శక్తి వస్తుంది. అయితే ఎలాంటి ఆహారాన్ని అయినా మింగడం ద్వారానే అందరం తీసుకుంటాం.

మింగడంలో అనేది చాలా తేలికంగా కనిపించినా దాని వెనక సంక్లిష్టమైన ప్రక్రియ ఉంటుంది. నాడులు, కండరాలు, కవాటాలు, మెదడు ఇలా చాలా భాగాలు పని చేస్తే కానీ ఆహారాన్ని మింగడం జరగదు. మొదట ఆహారాన్ని నోట్లో పెట్టుకోగానే, అక్కడి నుండి మెదడుకు సమాచారం వెళ్తుంది. తర్వాత మెదడు నుండి వచ్చిన సందేశాల ఆధారంగా నోరు కదలడం మొదలవుతుంది. నోట్లో ఆహారం పెట్టుకోగానే కొండ నాలుక నుండి స్వరపేటిక వరకు ఉండే భాగాన్ని నాలుక మూసేస్తుంది.

నాలుకపై ఉన్న ఆహారం శ్వాస మార్గంలోకి వెళ్లకుండా ఎపిగ్లాటిస్ అనే మృదులాస్తి పొర శ్వాస నాళాన్ని మూసేస్తుంది. తర్వాత అన్నవాహిక పై స్పింక్టర్ తెరుచుకుంటుంది. ఈ ప్రక్రియ అంతా కొన్ని సెకన్లలో జరిగిపోతుంది. తర్వాత ఆహారంలో అన్నవాహిక నుండి గొట్టంలాంటి నిర్మాణం గుండా జీర్ణాశయంలోకి చేరుకుంటుంది. ఆహారం మింగడానికి ఇన్ని భాగాలు సరిగ్గా పని చేయాల్సి ఉంటుంది. ఇందులో ఏ ఒక్కదాంట్లో అయినా సమస్య ఏర్పడితే మింగడం కష్టంగా మారుతుంది. దీనినే డిస్ ఫేజియా అని పిలుస్తారు.

మింగడంలో సమస్య ఎలా వస్తుంది? యాసిడ్ రిఫ్లక్స్, గ్యాస్ట్రో ఎసోఫాగియల్ రిఫ్లక్స్ వ్యాధి: యాసిడ్ రిఫ్లక్స్ లక్షణాలు కడుపులోని పదార్థాలు తిరిగి అన్నవాహికలోకి ప్రవహించినప్పుడు కనిపిస్తాయి. గుండెల్లో మంట, కడుపు నొప్పి, బర్పింగ్ వంటి లక్షణాలు కనిపిస్తాయి. గుండెల్లో మంట: గొంతులో చేదు రుచితో గుండెల్లో లేదా ఛాతిలో మంట సంభవిస్తుంది. ఈసోఫేగల్ వెబ్ : కొందరికి అన్నవాహికలోని కణజాలం పలుచటి పొరలా ఏర్పడుతుంది. దీనిని ఈసోఫేగల్ వెబ్ అంటారు. ఇది అన్నవాహికలో ఎక్కడైనా రావొచ్చు. చాలా మందిలో పై భాగంలోనే ఏర్పడుతుంది. రక్తహీనత ఉన్నవారిలో ఇది ఎక్కువగా వస్తుంది. అకలేషియా కార్డియో: అన్నవాహికలోని కండరాలు సరిగ్గా తెరచుకోకపోవడం వల్ల అకలేషియా కార్డియో సంభవిస్తుంది. అన్నవాహిక, జీర్ణాశయం కలిగే చోట ఉండే వలయం సరిగ్గా తెరచుకోకపోవడం వల్ల ఆహారం జీర్ణాశయంలోకి చేరుకోదు. నాడీ సమస్యలు: ఆహారం మింగడానికి తోడ్పడే కండరాలు, నాడులను దెబ్బతీసే ఎలాంటి సమస్యలైనా డిస్ ఫేజియాకు దారి తీస్తాయి. నాడీ సమస్యలు, పక్షవాతం, న్యూరాని డిసీజ్ వంటి వాటి వల్ల మింగడం కష్టంగా మారుతుంది. అన్నవాహిక క్యాన్సర్: అన్నవాహిక యొక్క లైనింగ్ లో ప్రాణాంతక కణితి ఏర్పడినప్పుడు అది క్యాన్సర్ కు దారితీయవచ్చు. ఇది ఆహారాన్ని మింగడానికి ఇబ్బందిని కలిగిస్తుంది. హెర్పెస్ ఎసోఫాగిటిస్ హెర్పస్ ఎసోఫాగిటిస్ సింప్లెక్స్ వైరస్ టైప్-1 వల్ల వస్తుంది. ఇన్ఫెక్షన్ వల్ల కొంత ఛాతీ నొప్పి వస్తుంది. అలాగే ఆహారం మింగడంలో ఇబ్బంది తలెత్తుతుంది.

ఈ కారణాల వల్ల కూడా మింగడంలో సమస్యలు రావొచ్చు. స్ట్రోక్. డిమెన్షియా. తల, మెడ, గొంతు క్యాన్సర్. క్యాన్సర్ చికిత్సలు( రేడియేషన్, కీమోథెరపీ). తల గాయం. పార్కిన్సన్స్ వ్యాధి. నాడీ సంబంధిత రుగ్మతలు. కండరాల బలహీనత.

**డిస్ ఫేజియా లక్షణాలు:** డిస్ ఫేజియా ఉన్న వారిలో మింగడంలో ఇబ్బందితో పాటు ఈ లక్షణాలు కూడా కనిపిస్తాయి. డ్రూలింగ్. గద్గద స్వరం. గొంతులో ఏదో పేరుకుపోయినట్లు అనిపించడం. రెగ్యురిటేషన్. బరువు కోల్పోవడం. గుండెల్లో మంట. మింగేటప్పుడు దగ్గు. మింగేటప్పుడు నొప్పి. ఆహారాన్ని నమలడం కష్టం. న్యూమోనియా. ముక్కు నుండి ఆహారం బయటకు రావడం.

# స్వామి మణికంఠ పీఠం స్వాములు శబరిమల యాత్రకు పయనం



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** స్వామి మణికంఠ పీఠం గురు స్వామి వెంకట్రావు గురుస్వామి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున శబరిమల అయ్యప్పస్వామి మాలలు ధరించి 41 రోజులు దీక్షలు చేసి, దీక్ష ముగించుకొని గురువారం గాజువాక జగ్గు సెంటర్ సమీపంలో దుర్గ దేవి ఆలయంలో స్వాములు ఇరుముడిని కట్టుకొని శబరిమల శ్రీ అయ్యప్ప స్వామి దీక్షను ముగించుకొని, ఇరుముడిని కట్టుకొని, శిరస్సుపై పెట్టుకొని , శబరిగిరి వాసుడు శ్రీ అయ్యప్ప స్వామి శరణు ఘోషతో మారుమ్రోగింది. ఈ సందర్భంగా గురు స్వామి వెంకట్రావు గురుస్వామి మాట్లాడుతూ శబరిగిరి వాసుడు శ్రీ అయ్యప్ప స్వామి దీక్షలు గత మూడు శతాబ్దాలుగా తరచు వేయటం జరుగుతుందని, ఆయనతో పాటు పెద్ద ఎత్తున మణికంఠ స్వాములు తదితర స్వాములతో మాలలు ధరింప చేయడమే కాక, స్వాములు యొక్క భక్తి భావన, భక్తి భజనలు, శరణఘోషనుల వంటి అనేక ప్రత్యేక పూజలు నిర్వహింప చేస్తూ, స్వామివారి 41 రోజు దీక్ష ముగింపు చేసి ఇరుముడి కట్టి అయ్యప్ప స్వామి కొండకి వెళ్లి, శబరిగిరి వాసునికి ప్రీతికరమైన ఇరుముడిని సమర్పించుకోవడానికి వెళ్తున్నట్లు తెలియపరిచారు. అనంతరం గురు స్వాములు చిన్నమనాయుడు స్వామి , నాగేశ్వరరావు స్వామి లు మాట్లాడుతూ శబరిగిరి వాసుని దీక్ష ముగించుకొని గురుస్వామి అయినటువంటి వెంకట్రావు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడిని కట్టించుకొని, నెత్తిన పెట్టుకొని, శబరి గిరీష్ శరణు ఘోషతో మారుమ్మోగేలా అయ్యప్ప స్వామి కి ఇరుముడిని సమర్పించేందుకు వెళుతున్నట్లు తెలియపరిచారు. వెంకట్రావు గురు స్వామి ఆధ్వర్యంలో ఉత్తరాంధ్రలో విశేషమైనటువంటి శ్రీ శబరిగిరి వాసుడు, శ్రీ మణికంఠ స్వామి వారికి విశేష అభిషేకాలతో పాటు విశేషమైన భజన కార్యక్రమాలు చేసినట్లు తెలియపరిచారు. అలాగే ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని, గురువుగారు ఆదేశించినట్లుగా ప్రతి స్వామి మాలను ధరించిన తర్వాత నిష్ట నియమనులతో దీక్ష కాలమును పూర్తిచేసుకుని, శబరిమలకు ఇరుముడి నెత్తిన పెట్టుకొని, స్వామి చెంతకు చేరాలని చెప్పారు. ప్రతి ఒక్క స్వామికి మాల ధారణ మంచి అనుభూతినిస్తుందని తెలియపరిచారు. ఈ వెంకట్రావు గురుస్వామి అధ్యక్షతన జరిగిన ఇరుముడి కార్యక్రమానికి, చిన్నం నాయుడు గురుస్వామి, నాగేశ్వరరావు గురుస్వామి, గణపతి గురు స్వామి, ప్రసాద్ స్వామి, శోభన్ స్వామి మరియు పలువురు గురు స్వాములు, స్వామి మణికంఠ పీఠం స్వాములు ఇరుముడి కట్టుకొని, నెత్తిన పెట్టుకొని, పారిశ్రామిక ప్రాంతాన్ని మారుమోగేలా శరణు ఘోష చెప్పుకొని శబరిమలై యాత్రకు బయలుదేరారు.

# విలువైన సూచన చేసిన ప్రధాని మోదీ..!!



అహ్మదాబాద్: గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల రెండో విడత ప్రచారం ఉధృతంగా సాగుతోంది. రెండో విడత అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనబోతోన్న నియోజకవర్గాల్లో భారతీయ జనత పార్టీ, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీలు వరుసగా రోడ్ షోలను నిర్వహిస్తోన్నారు. ఆయా పార్టీలకు చెందిన స్టార్ క్యాంపెయినర్లందరూ అక్కడే మకాం వేశారు. కేంద్ర మంత్రులూ రోడ్ షోలను నిర్వహిస్తోన్నారు. ఈ నెల 5వ తేదీన జరిగే రెండో విడత అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ కోసం సర్వశక్తులను ఒడ్డుతున్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, పలువురు కేంద్రమంత్రులు వేర్వేరు నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తోన్నారు. రోడ్ షోలను నిర్వహిస్తోన్నారు. హామీల వర్షాన్ని కురిపిస్తోన్నారు. అదే సమయంలో ప్రత్యర్థి పార్టీలపై ఎదురుదాడికి దిగుతున్నారు. ఫలితంగా ఆయా పార్టీల అగ్రనాయకులు, అభ్యర్థుల మధ్య పోటాపోటీగా ప్రచార యుద్ధం సాగుతోంది.

మలి విడత ప్రచార పర్వంలో భాగంగా భాగంగా- పంచ మహల్ జిల్లాలోని కలోల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తనపై చేసిన వ్యాఖ్యలను ఆయన తిప్పి కొట్టారు. మల్లికార్జున ఖర్గె అంటే తనకు ఎంతో గౌరవం ఉందని అంటూనే విమర్శలు గుప్పించారు. గాంధీ కుటుంబం చెప్పినట్లుగా ఆయన నడుచుకుంటోన్నారని ధ్వజమెత్తారు. ఈ దుస్థితి నుంచి బయటపడాలంటే కాంగ్రెస్ నాయకులు ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంచాలంటూ మోదీ సూచన చేశారు.

గుజరాత్ రామభక్తుల భూమి.. మల్లికార్జున ఖర్గె తనను వంద తలల రావణుడితో పోల్చారని, నిజానికి తాము రామభక్తులమని మోదీ అన్నారు. ఈ ఎన్నికల్లో రామభక్తులు తమ సత్తా చాటుతారని, ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కాంగ్రెస్ నాయకులందరూ ప్రజాస్వామ్యం కంటే గాంధీ కుటుంబానికి అధిక ప్రాధాన్యత ఇస్తారంటూ మోదీ ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంచాలని హితవు పలికారు. ఈ దుస్థితి నుంచి బయటపడాలంటే కాంగ్రెస్ నాయకులు ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంచాలంటూ మోదీ సూచన చేశారు.

ప్రజాస్వామ్యంపై ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే కాంగ్రెస్ పార్టీ ఈ దుస్థితికి చేరుకునేది కాదని మోదీ ఎదురు దాడి చేశారు. ఒకే కుటుంబాన్ని నమ్ముతారని, అది ప్రజాస్వామ్యం కాబోదని అన్నారు. ఒక కుటుంబాన్ని సంతోష పెట్టడానికి కాంగ్రెస్ నాయకులు ఏదైనా చేయగలరంటూ ధ్వజమెత్తారు. ఆ కుటుంబమే తమకు సర్వస్వంగా భావిస్తారని, ప్రజాస్వామ్యంపై విశ్వాసం ఉంచరని మండిపడ్డారాయన. మోదీని ఎవరు ఎంత ఎక్కువగా తిడితే అంత గుర్తింపు అనే విధానం కాంగ్రెస్‌లో ఉందని పేర్కొన్నారు. ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు.

ముమ్మరంగా పోలింగ్.. గుజరాత్‌లో ఉన్న మొత్తం అసెంబ్లీ స్థానాల సంఖ్య 182. వాటికి కేంద్ర ఎన్నికల సంఘం రెండు దశల్లో పోలింగ్ నిర్వహించనుంది. తొలి విడతలో 19 జిల్లాల్లోని 89 స్థానాలకు గురువారం పోలింగ్ జరగనుంది. దక్షిణ గుజరాత్, కచ్, సౌరాష్ట్ర రీజియన్లలోని జిల్లాలు ఇందులో ఉన్నాయి. మిగిలిన 93 స్థానాలకు డిసెంబర్ 5వ తేదీన పోలింగ్ ఉంటుంది. తొలి విడతలో మొత్తం 2,39,76,670 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. వీరిలో 1,24,33,362 మంది పురుషులు, 1,1,5,42,811 మంది మహిళలు, 497 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు.

# తనపై మోపిన ఆరోపణల ను ఖండించిన కార్పొరేటర్ రోహిణి



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 12వ వార్డు అక్కర మాని రోహిణిపై మోపిన ఆరోపణలను ఖండిస్తూ సంతపాలెం సామాజిక భవనంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ప్రజలను మోసం చేసిన బలివాడ పద్మజ కేసులో మా పార్టీకి గానీ, మాకు గానీ ఎటువంటి సంబంధాలు లేవని వివరణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కొంతమంది ప్రజలను ఉద్యోగాల పేరిట మోసం చేసిన పద్మజ అనే ఆమెతో ఎటువంటి సంబంధాలు లేవని అన్నారు.ఓ ప్రజాప్రతినిధిగా, కార్పొరేటర్‌గా నా వద్దకు బాధితులు వల్లి అనే వ్యక్తి తన తల్లి వచ్చారని పద్మజ ఉద్యోగం పేరిట రెండు లక్షల రూపాయలు ఇచ్చామని చెప్పారు. 12వ వార్డు శివాలయం ప్రక్కన మా పార్టీ జెండాలతో ధూళి రఘు అనే వ్యక్తి ఆఫీస్ పెట్టారు. అది పార్టీ ఆఫీస్ కాదని అది రియల్ ఎస్టేట్ ఆఫీస్ అని చెప్పారు. ఈ కేసును ధూళి రఘు సెటిల్మెంట్ చేస్తానని చెప్పి పద్మజ బాధితులను ఆ రియల్ ఎస్టేట్ ఆఫీసుకు రమ్మని చెప్పారని, 30 మంది పైగా బాధితులు వచ్చారని . వల్లి తన తల్లి ధూళి రఘు వద్దకు వచ్చి మా వద్ద డబ్బులు లేవు నా వద్ద ఉన్న కారు పై డబ్బులు ఇప్పించమని , ఆ కారుని ధూళి రఘు ఆఫీస్ కు తీసుకువచ్చారని ఎప్పటికీ దానిపై డబ్బులు ఇవ్వకపోవడంతో అడిగితే ఆ కారు నా వద్ద లేదని అది కార్పొరేటర్ రోహిణి తీసుకువెళ్లిందని చెప్పడంతో బాధితుడు పార్టీ అధిష్టానం దృష్టికి వెళ్లడంతో దీనిపై విచారణ జరిపారు. ధూళి రఘు వద్ద ఎక్కువ కారులు ఉంటాయని నా కారు సర్వీసింగ్ కి ఇవ్వడంతో తన వద్ద ఉన్న కారును పంపించాడని చెప్పారు. బాధితుడు వల్లి అనే వ్యక్తి కారు అని నాకు తెలియదని వాపోయారు. కావాలని నాపై ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇటువంటివి కావాలనే చేసి మాపై గాని మా పార్టీపై గాని నిందలు మోపితే సహించేది లేదని ఆగ్రహించారు. ధూళి రఘు పై ఆరిలోవ పోలీసులు రెండు కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. ఆమెతోపాటు బాధితులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ నివారణకు ప్రజలకు అవగాహన కల్పించండి




**గాజువాక, (విశాఖ సమాచారమ్):** ప్రపంచ ఎయిడ్స్ డే సందర్భంగా గాజువాక డిజైర్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీనగర్ నుండి జగ్గు జంక్షన్, గాజువాక పోలీస్ స్టేషన్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా బీజేపీ ఎంపీ, దక్షిణాది రాష్ట్రాల విప్ జీవీఎల్. నరసింహారావు, మరియు గాజువాక బీజేపీ కన్వినర్ కర్ణం రెడ్డి నర్సింగరావు విచ్చేసి జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి జీవీఎల్ మాట్లాడుతూ నాలుగేళ్ళ కిందటితో పోల్చితే ప్రస్తుతం ఎయిడ్స్ పై ప్రతి ఒక్కరికి అవగాహన పెరిగిందని అలాగే ఎయిడ్స్ బాధితులు కూడా క్రమం గా తగ్గిందన్నారు. ఎయిడ్స్ పై అందరకి అవగాహనా ఉండాలని అలాగే ఎయిడ్స్ వ్యాధి గ్రస్థులను చిన్న చూపు చూడకుండా వాళ్ళను స్నేహ పూర్వకంగా మెలగాలన్నారు.

దేశంలో ఐదు రాష్ట్రాలలో 1350 హెచ్ ఐవి సోకిన విద్యార్థులకు వసతి చదువుతో పాటు మందులు పౌష్టికాహారం అందజేస్తున్న డిజైర్ సొసైటీ నిర్వాహకులు రవిబాబు,లక్ష్మణ్‌లను అభినందించారు. కార్యక్రమంలో గాజువాక బీజేపి కోఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు , బాటా.శ్రీను,రవీంద్ర ఇండియన్ పబ్లిక్ స్కూలు అదినేత పరశురాం,బీజేపి మండల అధ్యక్షులు కిలాని మునలయ్య , అప్పలరాజు ,నాగేశ్వరరావు ,జిలకర్ర రమణ, భువనేశ్వరి, రోహిణి,పుష్పలత, పద్మ, ప్లీడరు కరణం.కళావతి , ఏఎన్ఆర్ హెల్పింగ్ హేండ్సు ప్రతినిధులు ,రంజిత్ ,స్ఫూర్తి అనాధ ఆశ్రమం పిల్లలు, ట్రూత్ ఆశ్రమం సంస్థ ప్రతినిధి అభిషేక్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ క్రీడల్లో ప్రతిభ చూపాలి : ఎమ్మెల్యే తిప్పల



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** ఏపీ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ మెన్ అండ్ ఉమెన్ చాంపియన్ షిప్ 2022-23 గత నెల 26 నుండి 28 వరకు గుంటూరు ఏఎన్ యు ఇనిస్ట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో పెదగంట్యాడ మండలంలో సత్య హెల్త్ జిమ్ శిక్షణ పొందిన ముద్దాడ తరుణ్ మెన్ వెయిట్ లిఫ్టింగ్ లో 81 కేజీల విభాగంలో ప్రథమ స్థానం కైవసం చేసుకుని స్నాక్ - 115 కేజీలు క్లీన్ జెక్ 150 కేజీలు మొత్తం 265 కేజీల బరువు ఎత్తి స్ట్రాంగ్ మెన్ అవార్డు దక్కించుకున్న శుభసందర్భంగా ముద్దాడ తరుణ్ ను స్థానిక, టి ఎన్ ఆర్ కళ్యాణమండపంలో సత్య హెల్త్ జిమ్ కోచ్ ఎస్ రాజారావు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా స్థానిక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, విశిష్ట అతిధిగా 74 వ వార్డు కార్పొరేటర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశీరెడ్డిలు పాల్గొని వారి చేతులమీదుగా తరుణ్ ను అభినందించి సత్కరించారు. ఈ సంధర్భంగా అతిధులు మాట్లాడుతూ మన ప్రాంతంలో శిక్షణ పొంది రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రధమ స్థానంలో తరుణ్ విజేతగా నిలవడం చాలా గర్వంగా ఉందన్నారు. తరుణ్ భవిష్యత్తులో రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా ప్రధమ స్థానంలో రాణించి మన ప్రాంతానికి, రాష్ట్రానికి మరింత ఖ్యాతిని తీసుకురావలని ఆశించారు. యువతను ప్రోత్సహస్తూ ఉత్తమ శిక్షణ ఇస్తూ వారి బంగారు భవిష్యత్తుకు పునాధులు వేస్తున్న కోచ్ రాజారావును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి, గంగులూరి రోజారాణి, పల్లా పెంటారావు, తరుణ్ తండ్రి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ లీగ్ పోటీలను ప్రారంభించిన మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఏ వృత్తిలో ఉన్న మానసిక ఉల్లాసానికి క్రీడల ఎంతో అవసరమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. గురువారం ఆమె విశాఖ రైల్వే గ్రూప్ లో డాక్టర్ టి డి ఆర్ రెడ్డి సారధ్యంలో ప్రైమరీ క్రికెట్ లీగ్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని ఏ వృత్తిలో ఉన్నప్పటికీ కొంత సమయం క్రీడలకు కేటాయించాలని తద్వారా ఆరోగ్యంతో పాటు మానసిక సమస్యలు తొలగిపోతాయని తెలిపారు. రైల్వే గ్రౌండ్ లో డాక్టర్ టి డి ఆర్ రెడ్డి సారధ్యంలో డిసెంబర్ 1వ తేదీ నుండి ఆరవ తేదీ వరకు ఈ క్రికెట్ పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఇందులో పలు డాక్టర్ల టీములు పాల్గొంటున్నాయి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి క్రీడలకి ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నారని మన విశాఖ నగరం నుండి అనేక మంది క్రీడాకారులు దేశ విదేశాలలో క్రీడలలో పాల్గొని మన నగరానికి మంచి పేరు తీసుకువచ్చారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో క్రికెట్ లీక్ మ్యాచ్ నిర్వాహకులు, టిడిఆర్ రెడ్డి, పైడా కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా నగరం నుండి పందులు తరలింపు




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్వచ్ఛందంగా పందుల పెంపకం దారులు తమ పందులను నగరం నుండి తరలిస్తున్నట్లు జివిఎంసి కమిషనర్ పి రాజా బాబు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం జివిఎంసి కమిషనర్ ఆదేశాల ప్రకారం అదనపు కమిషనర్ డాక్టర్ వి. సన్యాసి రావు, ఎఎంఓహెచ్ డాక్టర్లు ఎన్. కిషోర్, కిరణ్ ఆధ్వర్యంలో అనకాపల్లి, గాజువాక, వేపగుంట, జ్ఞానపురం జోన్లలో పందుల నిర్మూలన కొరకు 4 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నాలుగు జోన్లలో సుమారు 106 పందులను కాల్చివేయడం జరిగిందని, కొంతమంది పందుల పెంపకం దారులు సుమారుగా 400 పందులను స్వచ్ఛందంగా నగరం నుండి బయటకు తరలించారని వెటర్నరి డాక్టర్ కిషోర్ తెలిపారు. పర్యావరణానికి, నగర పరిశుభ్రతకు, ప్రజారోగ్యానికి తీవ్ర విఘాతం కల్పిస్తున్నందున వీటి నిర్మూలన అవసరమని తెలిపారు. పందుల పెంపకం దారులను చాల సార్లు హెచ్చరించినప్పటికీ వారిలో మార్పు రానందున వారి పందులను ప్రత్యేక బృందాలతో నిర్మూలించడం జరుగుతుందని, అంతే కాకుండా ప్రజారోగ్యానికి హాని కలిగించే పందులు తొలగించని యెడల, పెంపకం దారులు జివిఎంసి సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన యెడల పెంపకం దారులపై బైండోవర్ కేసులు పెడతామని తెలిపారు.

ఈ పందులు నిర్మూలనా కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట రమణ, గన్ మ్యాన్లు నాయుడు, రాము తదితరులు పాల్గొన్నారు.

# యువ ఓటర్ల నమోదుపై దృష్టిసారిస్తాం

**విజయనగరం:** జిల్లాలో 18-19 సంవత్సరాల వయస్సులోని యువతను కొత్త ఓటర్లుగా నమోదు చేయడంపై దృష్టి సారిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.సూర్యకుమారి తెలిపారు. ముఖ్యంగా విద్యాసంస్థల్లో చదువుతున్న యువతను ఓటర్లుగా నమోదు చేసేందుకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఆయా విద్యాసంస్థల వద్ద వున్న విద్యార్థుల డేటా ఆధారంగా 18 ఏళ్లు నిండి ఓటర్లుగా నమోదుకాని వారందరినీ పెద్ద ఎత్తున ఓటర్లుగా నమోదు చేయించే ప్రయత్నం చేయనున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనాతో కలసి కేంద్ర ఎన్నికల సంఘం డిప్యూటీ కమిషనర్ నితేష్ వ్యాస్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై గురువారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఉన్నత విద్యాసంస్థల్లో విద్యావంతులైన యువత అధికంగా వుంటారని, వారిని ఓటర్లుగా నమోదు చేసేవిధంగా వ్యూహాలు రూపొందిస్తున్నట్టు చెప్పారు. ఓటర్ల ఫొటో గుర్తింపు కార్డుల పంపిణీని ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ సి.ఇ.ఓ. ముఖేష్ కుమార్ మీనా సూచించారు.

వీడియో కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.